స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 107 | శుక్రవారం, 4 సెప్టెంబర్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 107 | FRIDAY, SEPTEMBER 4, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


ఆర్అండ్‌బీ పనులపై మంత్రి కోమటిరెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష



2



# కేబినెట్ నుంచి కొండా ఔట్

## సురేఖ బర్తరఫ్‌కు సీఎం సిఫారసు.. గవర్నర్ ఆమోదముద్ర



- క్రమశిక్షణపై ఉపేక్షించేది లేదని హైకమాండ్ సంకేతాలు
- ప్రణాళికా సంఘం ఛైర్మన్ పదవి నుంచి చిన్నారెడ్డిని తప్పించిన అధిష్ఠానం
- ఆయన స్థానంలో గద్వాల విజయలక్ష్మికి చో
- ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్‌గా గద్వాల విజయలక్ష్మి
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద
- కుడా ఛైర్ పర్సన్‌గా గుండు సుధారాణికి ఛాన్స్









రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లోక్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం, అజారుద్దీన్, పలువురు ఎంపీలు

**హైదరాబాద్ ప్రతినిధి, (వార్త వేదిక సూర్య):**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఊహించిన పరిణామమే చోటుచేసుకుంది. కొండా సురేఖ రాజీనామాకు నిరాకరించడంతో, ఆమెను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆమెను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసేందుకు ప్రతిపాదించిన అధికారిక సిఫార్సు లేఖను సీఎంఓ ఇప్పటికే గౌరవ గవర్నర్‌కు పంపించింది. కొంత కాలంగా కొండా సురేఖ వ్యవహారశైలి ప్రభుత్వానికి, పార్టీకి ఇబ్బందికరంగా మారింది. సీఎం రేవంత్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. చివరికి సీఎం కుటుంబసభ్యులను టార్గెట్ చేయడం, కొండా సురేఖ కుమార్తె సీఎంపై వ్యక్తిగత విమర్శలు చేయడంతో పరిస్థితి చేయి దాటిపోయింది. పీసీసీ క్రమశిక్షణా కమిటీ పదవుల నుంచి తప్పించాలని సిఫారసు చేయడంతో హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో పరిపాలనాపరమైన, నామినేటెడ్ పదవుల్లో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం మిగతా 2లో..



## హైకమాండ్‌ను బ్లాక్‌మెయిల్ చేసి బర్తరఫ్ చేశారు

నన్ను తొలగించకపోతే తప్పుకుంటానని అధిష్ఠానంపై ఒత్తిడి తెచ్చారు

- రేవంత్‌రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు
- నా కుమార్తె వ్యాఖ్యలకు నేనెలా బాధ్యురాలిని?
- కనీసం నా వివరణ కూడా తీసుకోకుండా కుట్ర పన్నారు
- ఎంఎల్‌ఏగా కొనసాగుతా.. కాంగ్రెస్‌లోనే ఉంటా..
- రాజీనామా చేయమని నన్నెవరూ అడగలేదు
- పార్టీ మారే ఆలోచన లేదు.. ప్లాన్-బీ గురించి ఇంకా ఆలోచించలేదు
- నా వల్ల ముగ్గురు బీసీ మహిళలకు పదవులు దక్కడం సంతోషంగా ఉంది
- బీసీ మహిళా మంత్రిగా అణచివేతకు గురయ్యా
- నిర్ణయంపై సీఎం రేవంత్ ఆత్మపరిశీలన చేసుకోవాలి
- మీడియా ఎదుట అధిష్ఠానానికి పంపిన లేఖ రిలీజ్ చేసిన కొండా సురేఖ

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):**

మంత్రి పదవి నుంచి తనను తొలగించడంపై కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడ్డారని ఆరోపించారు. సురేఖను తొలగించకపోతే తాను తప్పుకొంటానని అధిష్ఠానాన్ని రేవంత్ బెదిరించారని ఆమె వ్యాఖ్యానించారు. లోక్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన ఇంకా వెలువడకముందే.. తన బర్తరఫ్‌ను ధ్రువీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మిగతా 2లో..

# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

- ఏటూరునాగారంలో దుస్తులు, జూట్ బ్యాగుల తయారీ యూనిట్లు ప్రారంభం
- 1,219 మందికి రేషన్ కార్డులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 3 (వార్త వేదిక సూర్య):**



ములుగు జిల్లా ఏటూరునాగారంలో రాష్ట్ర మంత్రి సీతక్క గురువారం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. ఏటూరునాగారంలో దుస్తుల తయారీ, జూట్ బ్యాగుల తయారీ యూనిట్లను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని సీతక్క పిలుపునిచ్చారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆధునిక యంత్రాలతో కూడిన శిక్షణ కేంద్రాలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. స్థానికంగా లభించే అటవీ ఉత్పత్తులను వినియోగించుకుని గ్రామాల్లోనే ఉపాధి, ఆదాయ అవకాశాలను పెంచుకోవాలని సూచించారు. ఇప్పపువ్వు, తేనె, విస్తరాకులతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై దృష్టి సారించాలన్నారు. శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు అందిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు కుటుంబాలకు అండగా మిగతా 2లో..





## హిందూ, ముస్లింలు కలిసి నడిస్తేనే తెలంగాణ అభివృద్ధి

- గత ప్రభుత్వం కొబ్బరికాయ కొట్టి చేతులు దులుపుకుంది
- ప్రజా ప్రభుత్వం నిధులు ఇచ్చి బ్రిడ్జిని పూర్తి చేసింది
- చంచల్‌గూడ–సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 3 (వార్తా వేదిక సూర్య):**

చంచల్‌గూడ–సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం కేవలం కొబ్బరికాయ కొట్టి చేతులు దులుపుకుందని, బ్రిడ్జి నిర్మాణానికి ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం నిధులు కేటాయించి పనులను పూర్తి చేసిందని తెలిపారు. 'నేను గతంలోనే చెప్పాను.. ఇది ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ' అని సీఎం అన్నారు. హైదరాబాద్‌లోని ప్రతి గల్లీ తనకు తెలుసని, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ మిగతా 2లో..





# సాగు నీటి కోసం సమర భేరి

- సెప్టెంబర్ 14లోపు సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల షెడ్యూల్ ప్రకటించాలి
- లేకుంటే వేలాది మంది రైతులతో కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర
- రైతన్నల కోసం పాదయాత్ర చేస్తా
- మిర్యాలగూడలో నిర్వహించిన రైతు మహాధర్నాలో కేటీఆర్

**హైదరాబాద్ సెప్టెంబర్ 3:( వార్త వేదిక సూర్య )**

రైతన్నల పంటలను కాపాడేందుకు మరోసారి పోరాటానికి సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద రైతుల పంటలు ఎండిపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. సెప్టెంబర్ 14లోపు ఎడమ కాలువకు నీటిని ఎప్పుడు, ఎంత మేరకు విడుదల చేస్తారో స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. గడువులోగా ప్రభుత్వం స్పందించకపోతే వేలాది మంది రైతులతో కలిసి కోదాడ నుంచి హాలియా వరకు స్వయంగా పాదయాత్ర చేపడతానని కేటీఆర్ ప్రకటించారు. మిర్యాలగూడలో నిర్వహించిన మిగతా 2లో..

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్రవ్యాప్తంగా భూ రీ–సర్వేను వేగవంతం చేయాలి..
- మందకొడి జిల్లాలపై ప్రత్యేక దృష్టి: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, సెప్టెంబర్ 3 (వార్తా వేదిక సూర్య):**



రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ప్రతి భూ యజమానికి చట్టబద్ధమైన హక్కులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం భద్రాద్రి ఐడీఓసీ కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని రెవెన్యూ, భూ రీ–సర్వే, రిజిస్ట్రేషన్, హౌసింగ్ అంశాలపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్, రెవెన్యూ శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేశ్‌కుమార్, రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి (రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపులు) రాజీవ్‌గాంధీ హనుమంతుతో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో భూ రీ–సర్వే పురోగతి, నాన్–కెడస్ట్రల్, కెడస్ట్రల్ గ్రామాల్లో సర్వే పనులు, లైసెన్స్‌డ్ సర్వేయర్ల పనితీరు, 22–ఏ భూములు, సాదా బైనామాలు, అటవీ–రెవెన్యూ భూముల సరిహద్దు వివాదాలు, ధరణి స్థానంలో అమలులోకి వచ్చిన భూ భారతి చట్టం, రిజిస్ట్రేషన్ శాఖ నూతన కార్యాలయాల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, రెండో విడత ఇళ్ల మంజూరు, ఉచిత ఇసుక సరఫరా తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ సామాన్య ప్రజలు మిగతా 2లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY సంపుటి:2 | సంచిక: 107 శుక్రవారం 4 సెప్టెంబర్, 2026

# కేబినెట్ నుంచి కొండా ఔట్

(మొదటి పేజీ తరువాయి)

వైస్ ఛైర్మన్‌గా ఉన్న చిన్నారెడ్డి నియామకాన్ని రద్దు చేస్తూ సీఎం నిర్ణయం తీసుకున్నారు. ఆయన స్థానంలో గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్, కేకే కుమార్తె గద్వాల్ విజయలక్ష్మిని ప్ర ణాళికా సంఘం నూతన వైస్ ఛైర్‌పర్సన్‌గా నియమి స్తూ ఆదేశాలు జారీ చేశారు.మహిళా సంబంధిత రంగాలు, అభివృద్ధి సంస్థలకు కూడా నూ తన సార థులను ప్రకటిస్తూ ముఖ్యమంత్రి ఆమోదం తెలిపా రు. తెలంగాణ రాష్ట్ర మహి ళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద నియామకానికి సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్ సిగ్న ల్ ఇచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెం దిన సీనియర్ నేత శారదకు ఈ కీలక బాధ్య తలు అప్పగించడం ద్వారా ఆ వర్గానికి పెద్దపీట వేసినట్లయింది. మరోవైపు ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి సంబంధించి కీలకమైన కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పీఠాన్ని కూడా భర్తీ చేశారు. మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణిని కుడా ఛైర్‌పర్సన్‌గా నియమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. కొండా సురేఖను తప్పించినందున ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయంలో సుధారాణికి ఈ ప్రాధాన్యత ఇచ్చారు. కేబినెట్ నుంచి కొండా సురేఖ తొలగింపు మరియు నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ రాష్ట్ర రాజకీయంలో సంచలనంగా మారింది. ప్రభుత్వ నిర్ణయంపై కొండా సురేఖ వర్గీయుల ప్రతిస్పందన ఎలా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారగా, రేవంత్ రెడ్డి మాత్రం తన నిర్ణయాలతో పాలనపై మరియు పార్టీపై తనకున్న పూర్తి పట్టును స్పష్టం చేశారు. రాజీనామా చేయాలని అధిష్ఠానం సూచించినా వెనక్కి తగ్గని కొండా సురేఖపై నేరుగా బర్తరఫ్ వేటు వేయడం, అదే సమయంలో కీలక నామినేటెడ్ పోస్టులను నింపడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన రాజకీయ, పరిపాలనా ముద్రను బలంగా చాటుకుంది. సురేఖ న్యూదిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి, తనపై తీసుకున్న క్రమశిక్షణా చర్యలను తీవ్రంగా ప్రశ్నించిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. క్రమశిక్షణా రాహిత్యం ఆరోపణలపై పార్టీ చర్య తీసుకోవాలనుకుంటే, ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే 'షో–కాజ్ నోటీసు' (వివరణ కోరే నోటీసు) జారీ చేయాలని ఆమె వాదించారు. ముఖ్యమంత్రి, ఇతర కాంగ్రెస్ నాయకులపై సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో, సురేఖపై చర్యలు తీసుకుంది. ఈ వ్యవహారం ఇప్పుడు ముఖ్యమంత్రికి, కొండా కుటుంబానికి మధ్య ప్రత్యక్ష ఘర్షణగా మారింది.ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన దిల్లీ పర్యటన ముగించుకుని ఈ సాయంత్రం హైదరాబాద్‌కు తిరిగి వస్తున్నారు. ఆయన శంషాబాద్ విమానాశ్రయం నుండి నల్గొండ క్రాస్ రోడ్స్‌కు చేరుకుని, అక్కడ చంచల్‌గూడ–సంతోష్ నగర్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తారు. అనంతరం అక్కడే జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు.

### కేబినెట్‌లో బీసీ వర్గానికి ప్రాధాన్యత..

రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక పదవుల్లో కూడా మార్పులు చేసింది. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుండి జి. చిన్నారెడ్డిని తొలగించి, ఆ స్థానంలో హైదరాబాద్ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని నియమించారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద నియమితులయ్యారు. తెలంగాణ కాంగ్రెస్‌లో క్రమశిక్షణకు సంబంధించిన వివాదం నడుస్తున్న తరుణంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే టి. మేఘా రెడ్డిపై చేసిన వ్యాఖ్యల కారణంగా చిన్నారెడ్డి కూడా విమర్శల పాలయ్యారు. కొండా సురేఖ తన పైన చర్యల సమయంలో బీసీ కార్డు తెర మీదకు తెచ్చారు. దీంతో.. చిన్నారెడ్డి పైనా చర్యలు వెంటనే తీసుకున్నారు. ఇదే సమయంలో బీసీ వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ వీరి స్థానం లో కొత్త నియామకాలు చేపట్టారు. చిన్నారెడ్డి స్థానంలో సీనియర్ నేత కేకే కుమార్తె గద్వాల విజయ లక్ష్మికి ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చెర్‌పర్సన్‌గా నెరెళ్ల శారద ను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సురేఖ ను బర్తరఫ్ చేయటం తో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణిని కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కుడా) ఛైర్ పర్సన్ గా నియమించారు. ఇక.. సురేఖ స్థానంలో కేబినెట్ లోకి బీసీ వర్గానికి చెందిన మహిళకు అవకాశం ఇవ్వనున్నారు. ఈ స్థానంలో కొత్త మంత్రి గా ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఆసక్తి గా మారింది. ఇక.. ఢిల్లీ కేంద్రంగా జరిగిన చర్చల్లో వీరిద్దరి పైనా చర్యలు తీసుకోవాలని రేవంత్ పట్టు బట్టినట్లు తెలుస్తోంది. ఫలితంగా హైకమాండ్ ఆమోదంతో వేటు వేసారు.

# హైకమాండ్‌ను బ్లాక్‌మెయిల్ చేసి బర్తరఫ్ చేశారు

(మొదటి పేజీ తరువాయి)

సురేఖ పలు కీలక విషయాలను వెల్లడించారు. తనను తొలగించే ముందు కనీసం ఒక్క మాట కూడా చెప్పలేదని సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. తన వివరణ కూడా తీసుకోలేదని, రాజీనామా చేయాలని కూడా ఎవరూ చెప్పలేదన్నారు. అధిష్ఠానం నుంచి తనకు ఎలాంటి సమాచారం రాలేదని చెప్పారు. తనతో మాట్లాడి వివరణ తీసుకుని ఉండాల్సిందని అన్నారు. తనపై వేం నరేందర్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, కొండల్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి కుట్ర చేశారని సురేఖ ఆరోపించారు. అయితే తదుపరి కార్యాచరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. తాను తప్పు చేశాననే భావన లేదన్నారు. తన కుమార్తె కొండా సుస్మిత మాట్లాడిన మాటలను పొంగులేటి సుధాకర్‌రెడ్డి రాజకీయంగా ఉపయోగించుకున్నారని ఆరోపించారు. సుస్మిత స్వతంత్ర వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అని, ఆమె అభిప్రాయాలను తాము ఖండించాల్సిన అవసరం లేదన్నారు. ఆమెతో తాము మాట్లాడించలేదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డిని చాలామంది విమర్శిస్తున్నా.. తన విషయంలోనే ఎందుకు ఇంత తీవ్రంగా స్పందించారో సీఎం ఆత్మపరిశీలన చేసుకోవాలని సురేఖ అన్నారు. రేవంత్ పీసీసీ అధ్యక్షుడు కావాలని కోరుకున్నవారిలో తామే ముందున్నామని గుర్తుచేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తర్వాత తాను ఎక్కువగా అభిమానించింది రేవంత్‌రెడ్డినేనని చెప్పారు. ప్రస్తుతం పార్టీ మారే ఆలోచన లేదని సురేఖ స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై తమకు అభిమానం ఉందన్నారు. 2018లో కూడా ఇదే "దుష్టశక్తులు" తనకు టికెట్ రాకుండా అడ్డుకున్నాయని, అందుకే అప్పట్లో బీఆరఎస్ వైపు చూడాల్సి వచ్చిందని చెప్పారు. అన్ని విషయాలను కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌కు వివరించినట్లు వెల్లడించారు. ఉరిశిక్ష పడిన ఖైదీని కూడా చివరి కోరిక అడుగుతారన్న కొండా సురేఖ తనను మాత్రం ఏ వివరణ అడగకుండానే తొలగించారని, తనను ఇలా ఏకపక్షంగా తొలగించటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తనను తొలగించడం అధిష్ఠానానికి కూడా ఇష్టం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పట్టుబట్టి తనని బర్తరఫ్ చేయిస్తున్నారని, 'బర్తరఫ్ చేస్తారా? నన్ను వెళ్లిపోమ్మంటారా' అని అధిష్ఠానాన్ని బ్లాక్‌మెయిల్ చేశారని ఆమె ఆరోపించారు. తన మీద, తన మాజీ ఓఎస్డీ మీద కుట్రలు చేస్తున్నారని, దీని వెనక వేం నరేందర్‌రెడ్డి, పొంగులేటి, కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మరికొందరు ఉన్నారన్నారు. అందరూ కలిసి కావాలని కక్షగట్టి నన్ను, సుమంత్ కుటుంబాన్ని వేధించారని విమర్శించారు. సుమంత్‌పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీపై నేను ఎలాంటి విమర్శలు చేయలేదు. ఒకప్పుడు మల్లు రవి కూడా ఒకప్పుడు కాంగ్రెస్‌ను తిట్టారు. మాజీ సీఎం రోశయ్య, జైపాల్‌రెడ్డి కూడా ఇందిరాగాంధీని తిట్టారు. నా కుమార్తె వ్యాఖ్యలకు నాపై చర్యలు తీసుకోవటం బాధాకరం. రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ పదవి తెచ్చుకున్నారని తిట్టినవారికి పదవులు ఇచ్చారు. నన్ను తొలగించినందుకు ఏమీ బాధపడటం లేదు. కారణం చెప్పకుండా తొలగించడమే చాలా బాధాకరం. బీసీ మహిళను ఇలా అవమానకరంగా తొలగించటం బాధాకరం. కారణం చెప్పకుండా తొలగించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. కారణం చెప్పాల్సిన బాధ్యత సీఎం, ఏఐసీసీపై ఉందని అన్నారు. మంత్రిగా తనకు ఎలాంటి అధికారాలు లేకుండా చేశారని, తన ప్రమేయం లేకుండానే తన శాఖలో నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. తనకు తెలియకుండా తన ఓఎస్డీ సుమంత్‌ను తప్పించారని, అభివృద్ధి విషయంలో తన నియోజకవర్గంపై వివక్ష చూపారని విమర్శించారు. తన శాఖలోని అంశాలపై కడియం శ్రీహరి జోక్యం చేసుకున్నారని, తన శాఖలోని అధికారులతో కడియం సమీక్షలు నిర్వహించారని తెలిపారు.మంత్రులందరూ సంతోషంగా ఉన్నారా? గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పాలని సురేఖ కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరూ సంతోషంగా లేరనే విషయం అందరికీ తెలుసనని తెలిపారు. ఇప్పటికైనా అందరూ బయటికి వచ్చి ధైర్యంగా మాట్లాడాలని సూచించారు. ప్రజలకు సేవ, అభివృద్ధి చేయలేకపోతున్నామనే బాధ అందరిలో ఉందని, పనుల జరగాలంటే ఎవరివద్దకు వెళ్లాలో తెలియని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారని ఆరోపించారు. ఇస్తామన్న హామీలు నెరవేర్చకపోవటం వల్ల ప్రజల్లో వ్యతిరేకత ఉందని స్పష్టం చేశారు. తాను తప్పు చేయలేదని, తనకు పశ్చాత్తాపం లేదని కొండా సురేఖ వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. వైఎస్ఆర్ తర్వాత రేవంత్ రెడ్డినే ఎక్కువ అభిమానించానని, రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు, సీఎం కావాలని తానే ముందు కోరుకున్నానని పేర్కొన్నారు. తనపై కక్షపూరితంగా చర్యలు తీసుకున్నారని భావిస్తున్నానన్న కొండా సురేఖ తన వల్ల ముగ్గురు బీసీ మహిళలకు పదవులు రావటం సంతోషకరమని తెలిపారు. తన కోసం చిన్నారెడ్డిపై వేటు వేయటం సరికాదని అభిప్రాయపడ్డారు. తన కుమార్తె వ్యాఖ్యలను తాను ఖండించాల్సిన అవసరం లేదన్న సురేఖ తన కుమార్తె వ్యక్తిగత అభిప్రాయాన్ని తప్పుపట్టే అధికారం తనకు లేదని స్పష్టం చేశారు. అధిష్ఠానానికి తాను ఇచ్చిన లేఖను మీడియాకు ఇస్తున్నానని, భవిష్యత్ కార్యాచరణపై ఇంకా ఆలోచించుకోలేదని తెలిపారు. జగ్గారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏం నిర్ణయం తీసుకున్నారని ఆమె నిలదీశారు. అధిష్టానం చర్యలకు ముందు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు వివరణాత్మక లేఖ రాశారు. తాజాగా ఆమె ఆ లేఖను బహిర్గతం చేశారు. 2026 ఆగస్టు 23న రాసిన ఈ లేఖలో తాను బీసీ మహిళా మంత్రిగా రాజకీయ అణచివేతకు గురవుతున్నట్లు వివరించారు. వరంగల్ ఈస్ట్ ఎమ్మెల్యేగా, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రిగా పనిచేస్తున్న ఆమె తనకు 31 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉందని, ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అనుభవం ఉందని ప్రస్తావించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తన అధికారాలు క్రమంగా కుదించబడుతున్నాయని ఆమె ఆరోపించారు. తన శాఖలకు సంబంధించిన కీలక నిర్ణయాలు సీఎంఓ నుంచి నేరుగా జారీ అవుతున్నాయన్నారు. తనను సంప్రదించకుండా తీసుకుంటున్నారని పేర్కొన్నారు. యాదాద్రి టెంపుల్ ట్రస్ట్ బోర్డు ఏర్పాటు వంటి ముఖ్యమైన అంశాల్లో తనకు సమాచారం కూడా ఇవ్వలేదని, సమ్మక్క–సారలమ్మ ఆలయ అభివృద్ధి నిధులు ఒక్క రోజులోనే రోడ్లు, భవనాల శాఖకు బదిలీ చేశారని వివరించారు. శ్రీ రామనవమి సందర్భంగా ప్రభుత్వ ప్రకటనల్లో తన ఫోటోను తొలగించడం తన గౌరవాన్ని దెబ్బతీసిందని అన్నారు. మాజీ ఓఎస్డీ సుమంత్‌ను తనకు తెలియకుండా తొలగించి, పోలీసులు మంత్రి నివాసానికి వచ్చి అరెస్టు చేయడానికి ప్రయత్నించారని, ఇప్పుడు అతనిపై నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వరంగల్ ఈస్ట్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఆలస్యం అవుతున్నాయని, స్మార్ట్ సిటీ, మోడల్ బస్ స్టాండ్, బొంధి వాగు విస్తరణ వంటి పనులు నిలిచిపోయాయని తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి దేవాదాయ శాఖ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించినా తనకు సమాచారం ఇవ్వలేదని, అభ్యంతరం తెలిపినా చర్యలు లేవని ఆరోపించారు. జగ్గా రెడ్డి విషయంలో అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని సీఎం చెప్పి, పరకాలలో రేవూరి ప్రకాశ్ రెడ్డికి భారీ మెజారిటీ ఇవ్వాలని బహిరంగంగా పిలుపునివ్వడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. తన 31 సంవత్సరాల కాంగ్రెస్ సేవను దృష్టిలో ఉంచుకుని న్యాయం జరిగేలా విచారణ జరపాలని ఖర్గేను కోరారు. లేఖతో పాటు సంబంధిత వీడియోలు, ఆధారాలు ఉన్న పెన్ డ్రైవ్‌ను కూడా జత చేశారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీపై తన విశ్వాసం చెరగలేదని స్పష్టం చేశారు. ఈ లేఖ ద్వారా అన్ని పరిణామాలను వివరించినా రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ కు అధిష్టానం తలొగ్గింది అని కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారు. తాను అధిష్టానానికి పంపిన లేఖను రిలీజ్ చేశారు.

కాగా కేబినెట్ నుంచి బర్తరఫ్ కావటంతో సురేఖ తదుపరి నిర్ణయం పైన ఉత్కంఠ కొనసాగుతోంది. కొండా సురేఖ ఇప్పుడు ఎమ్మెల్యే పదవికి.. పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు తన మద్దతు దారులతో మంత్రాంగం కొనసాగిస్తున్నారు. తన పైన వేటు ఖాయమని డిసైడ్ అయిన సురేఖ తదుపరి కార్యాచరణ కు నిర్ణయించారు. ఇప్పటికే బీజేపీ నుంచి కొండా సురేఖ కుటుంబానికి ఆహ్వానం అందింది. దీంతో.. సురేఖ తిరిగి బీఆరఎస్ వైపు వెళ్తారా.. లేక బీజేపీ లోకి వెళ్తారా అనేది నిర్ణయం కావాల్సి ఉంది. తనను బర్తరఫ్ చేయటం అవమాన కరంగా భావిస్తున్న సురేఖ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నిక లో పోటా చేయాలని భావిస్తున్నారు. దీంతో.. ముందుగా రాజీనామా ప్రకటన తరువాత.. తదుపరి రాజకీయ ప్రయాణం పైన ప్రకటన చేసే విధంగా ఆలోచన చేస్తున్నారు. దీంతో.. ఇప్పుడు కొండా సురేఖ నిర్ణయం పైన కాంగ్రెస్ లో ఉత్కంఠ పెరుగుతోంది. మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో సమీకరణాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై రాజీనామా, బర్తరఫ్ వార్తలు వస్తున్న సందర్భంగా ఆయన ఆమెను తన పార్టీలోకి బహిరంగంగా ఆహ్వానించారు. కొండా సురేఖను తన పార్టీలోకి ఆహ్వానించిన కేఏ పాల్ మీ కోసం ప్రజాశాంతి పార్టీ ఉంది వేరే పార్టీలోకి వెళ్లకండి అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన ఒక వీడియోలో కాంగ్రెస్ లో సామాజిక సమీకరణాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో రెడ్డి నాయకుల పదవులకు ఎలాంటి డోకా ఉండదు, కేవలం బీసీ నాయకుల పదవులకే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో రెడ్డి నాయకులకే పెద్దపీట వేస్తూ, బీసీ నాయకులను అణచివేస్తున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు.80 సంవత్సరాలలో 5 శాతం ఉన్న రెడ్లను 12 మందిని ముఖ్యమంత్రిని చేసింది కాంగ్రెస్ పార్టీ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. కొండా సురేఖ వంటి బీసీ వర్గానికి చెందిన బలమైన నాయకురాలు ప్రజాశాంతి పార్టీలోకి వస్తే తగిన గౌరవం, ప్రాధాన్యత దక్కుతాయని పేర్కొన్నారు. బీసీలు, బడుగు బలహీన వర్గాలు ఒక్కటి కావాలని పిలుపునిచ్చారు.కొండా సురేఖ బర్తరఫ్ కు గవర్నర్ కు లేఖ పంపిన వేళ కేఏ పాల్ చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టాన్ని రూపొందించి పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. తహసీల్దార్లు, ఆర్డీవోలు, రెవెన్యూ సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని సూచించారు. భూములు ఉన్న వారికి న్యాయం చేసే విధంగా భూ భారతి చట్టాన్ని రూపొందించామని, ఎలాంటి దరఖాస్తులు వచ్చినా సర్వే నిర్వహించి సంబంధిత రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధుల సహకారంతో భూ సర్వేను పూర్తి చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలే ముఖ్యమని, వారి సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలు, రైతుల కోసమే భూ భారతి చట్టాన్ని రూపొందించామని, అధికారుల సౌకర్యం కోసం కాదని స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహించే ఏ అధికారినీ ఉపేక్షించబోమని, శాఖాపరమైన చర్యలు తక్షణమే తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశం కేవలం కాగితాలకే పరిమితం కాదని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను గుర్తించి అధికారుల సమక్షంలో పరిష్కరించేందుకు నిర్వహించామని తెలిపారు. గత కొన్ని నెలలుగా కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను సేకరించి తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అధికారుల ప్రవర్తనలో మార్పు రాకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంతమంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు విధులు నిర్వహిస్తున్నారు, వారి పరిధిలో ఎంత భూమిని సర్వే చేశారనే పూర్తి నివేదిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. అధికారులు చేసే పనుల వల్ల రాష్ట్ర ప్రభుత్వం తలదించుకునే పరిస్థితి రాకూడదని, పనితీరును సరిచేసుకోకపోతే ఇబ్బందులు తప్పవని అన్నారు. సబ్ రిజిస్ట్రార్లు, తహసీల్దార్లపై వస్తున్న వార్తలను తాను గమనిస్తున్నానని, వాటికి సంబంధించిన నివేదిక తన వద్ద ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పనిచేసే హక్కు, ధైర్యం ఎవరు ఇచ్చారని అధికారులను ప్రశ్నించిన మంత్రి, అలా వ్యవహరిస్తే ఉపేక్షించబోనని స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లాల అదనపు కలెక్టర్లు, సబ్ రిజిస్ట్రార్లు కింది స్థాయి అధికారులతో సమన్వయంతో పనిచేసి సర్వేను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తు చేసుకునే ప్రతి వ్యక్తిని మనిషిగా గుర్తించి, అతని సమస్యను అర్థం చేసుకుని పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని సూచించారు. మొదటి విడత ఎల్–1 కేటగిరీలో ప్రారంభమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు ప్రారంభం కాని ఇళ్లను రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో చేర్చాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రవాణాతో కలిపి రూ.230కే సిమెంట్ బస్తా అందుబా టులో ఉందని, దీనివల్ల లబ్ధిదారులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు అందుబాటులో ఉండి సహకరించాలని సూచించారు. జనగామ జిల్లా కలెక్టర్ రూపొందించిన యాప్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉందని, దానిని అన్ని జిల్లాల కలెక్టర్లు అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ–సర్వేలో లైసెన్స్‌డ్ సర్వేయర్లు తప్పనిసరిగా పాల్గొనాలని మంత్రి స్పష్టం చేశారు. రీ–సర్వే విధులకు హాజరుకాకుండా ప్రైవేట్ సర్వేలకు మాత్రమే పరిమితమయ్యే సర్వేయర్లకు నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ సర్వే పనులకు అవసరమైన శిక్షణ పొందిన సిబ్బందిని తగిన సంఖ్యలో సిద్ధం చేయడంతో పాటు ప్రత్యామ్నాయ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని కలెక్టర్లు, అదనపు కలెక్టర్లను ఆదేశించారు. సర్వే పనులను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రీ–సర్వేను వేగవంతం చేయాలని సూచించారు. ధరణి స్థానంలో ప్రభుత్వం నూతన భూ భారతి వ్యవసాయ, రెవెన్యూ చట్టాలను తీసుకువచ్చి అధికారాలను వికేంద్రీకరించిందని మంత్రి తెలిపారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్ స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించామని చెప్పారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా పారదర్శకంగా రెవెన్యూ సేవలు అందించాలని ఆదేశించారు. సాదా బైనామాలు తదితర సమస్యలను సమగ్రంగా పరిశీ లించి అర్హత ఉన్న ప్రతి రైతుకు చట్టబద్ధమైన హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకోవా లన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దు వివాదాలను శాశ్వతంగా పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా సమావేశమై శాస్త్రీయ పద్ధతుల్లో భూముల కొలతలు చేపట్టి సరిహద్దులను నిర్ధారించాలని సూచించారు. గతంలో పోడు భూములకు పట్టాలు పొందిన రైతులు బోర్లు, విద్యుత్ కనెక్షన్లు తదితర సౌకర్యాలు పొందే సమయంలో ఇబ్బందులు, వేధింపులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

# హిందూ, ముస్లింలు కలిసి నడిస్తేనే తెలంగాణ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

కోరిన అభివృద్ధి పనులను మంజూరు చేయాలని అధికారులను ఈ వేదికగా ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బలాల కళాశాల అభివృద్ధికి రూ.20 కోట్లు కోరారని, అందుకు రూ. 25 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని, అయితే ఏడాదిన్నరలో అభివృద్ధి పనులను పూర్తి చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేదేనని స్పష్టం చేశారు. విద్య కోసం ఎంత ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో అసదుద్దీన్ ఓవైసీ హిందుస్థాన్‌కు మద్దతుగా నిలిచి దేశభక్తిని చాటుకున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు. రాజకీయ సిద్ధాంతాలు వేరైనా దేశభక్తి విషయంలో అందరం ఒక్కటేనని పేర్కొన్నారు. కేబుల్ బ్రిడ్జిని చూడాలంటే ప్రస్తుతం దుర్గం చెరువుకు వెళ్లాల్సి వస్తోందని, అందుకే మీరాలం చెరువులో మూడు కిలోమీటర్ల మేర కేబుల్ బ్రిడ్జి నిర్మించబోతున్నామని సీఎం తెలిపారు. వచ్చే ఎన్నికల్లోగా గౌలిగూడ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రో రైలు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని, మెట్రోలో వచ్చి ప్రజలను ఓట్లు అడుగుతామని అన్నారు. హైదరాబాద్‌లో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మించబోతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. హిందూ, ముస్లింలు కలిసి నడిస్తేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి చేపడతామంటే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అడ్డుకోవాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. మూసీని అభివృద్ధి చేసి నైట్ ఎకానమీని ప్రోత్సహిస్తామని, నగరంలోని పేద ముస్లింలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్, వనస్థలిపురం, రాజేంద్రనగర్, శంషాబాద్ వరకు మెట్రోను విస్తరించబోతున్నామని సీఎం ప్రకటించారు. హైదరాబాద్ నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అడుగడుగునా అడ్డుకుంటున్నారని విమర్శించారు.

# సాగు నీటి కోసం సమర భేరి

(మొదటి పేజీ తరువాయి)

రైతు మహాధర్నాలో కేటీఆర్ మాట్లాడుతూ సాగర్‌లో ప్రస్తుతం 180 టీఎంసీల నీరు ఉన్నప్పటికీ ఎడమ కాలువ కింద ఉన్న రైతులకు చుక్క నీరు ఇవ్వకపోవడం దారుణమన్నారు. నీళ్లు లేక కాదు.. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఈ సీజన్‌లో నీటిని విడుదల చేసే అవకాశం పూర్తిగా ఉన్నప్పటికీ ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ వ్యవసాయ రంగం దేశానికే ఆదర్శంగా నిలిచిందని కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ అన్నపూర్ణగా, ధాన్య భాండాగారంగా మారిందని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వరి ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచిందని, తెలంగాణ రైస్‌బౌల్‌గా పేరుగాంచి న మిర్యాలగూడ పచ్చని మాగాణాలతో కళకళలాడిందని తెలిపారు. నేడు అదే ప్రాంతంలో రైతులు పంటలకు నీళ్లు కావాలని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి రావడం కాంగ్రెస్ ప్ర భుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. మిర్యాలగూడతో పాటు హుజూర్‌నగర్, నాగార్జునసాగర్, కోదాడ, సూర్యాపేట, నల్ల గొండ, నకిరేకల్ సహా సాగర్ ఎడమ కాలువ కింద ఉన్న రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉందన్నారు. కేసీఆర్ పాలనలో ధీమాగా వ్యవసాయం చేసిన రైతులు నేడు పంటలు ఎండిపోతుంటే నీళ్లు వస్తాయో రావో తెలియని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. రూ.2 లక్షల రుణమాఫీ, రైతులకు పెరిగిన ఆర్థిక సాయం, కౌలు రైతులకు మద్దతు, పంటలకు బోనస్ వంటి హామీలతో అధికారంలోకి వచ్చి వాటిని విస్మరించిందని ఆరోపించారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి రైతులను మభ్యపెట్టారని మండిపడ్డారు. రైతులు కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే నేడు మోసపోయామని భావించే పరిస్థితి వచ్చిందని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారి కళ్ల ముందే పంటలు ఎండిపోతున్నా స్పందించడం లేదని విమర్శించారు. సాగర్ ఎడమ కాలువ రైతుల సమస్య కోసం 2003లో కేసీఆర్ చేపట్టిన కోదాడ–హాలియా పాదయాత్రను కేటీఆర్ గుర్తుచేశారు. అప్పటి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి రైతులకు నీరు విడుదల చేయించడంలో కేసీఆర్ విజయం సాధించారని చెప్పారు. అదే పోరాట స్ఫూర్తితో ఇప్పుడు మరోసారి రైతుల కోసం పాదయాత్రకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. "సెప్టెంబర్ 14లోపు ఎడమ కాలువకు నీటిని ఎప్పుడు విడుదల చేస్తారు? ఎన్ని తడులకు నీళ్లు ఇస్తారు? ఎంత మేరకు నీరు అందిస్తారు? అనే విషయాలపై స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలి. లేకుంటే వేలాది మంది రైతులతో కలిసి కోదాడ నుంచి హాలియా వరకు నేనే స్వయంగా పాదయాత్ర చేస్తా" అని కేటీఆర్ స్పష్టం చేశారు. నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో సాగర్ ఆయకట్టు రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు.

# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)

నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా 1,219 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను మంత్రి సీతక్క పంపిణీ చేశారు. విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను అందజేశారు.

### ఏటూరునాగారంలో విజయోత్సవ ర్యాలీ

ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకుని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సందర్భంగా మంత్రి సీతక్క నేతృత్వంలో ములుగు జిల్లా ఏటూరునాగారంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ర్యాలీ కొనసాగింది.

# ఆర్అండ్‌బీ పనులపై మంత్రి కోమటిరెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 3(వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో రోడ్లు, భవనాల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖ పనులపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, చీఫ్ ఇంజినీర్లు బీవీ రావు, ధర్మారెడ్డి, రాజేందర్, నర్సింగా రావు, రాజేశ్వర్ రెడ్డి, వనజతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శాఖ పరిధిలో కొనసాగుతున్న రోడ్లు, భవనాల అభివృద్ధి పనుల పురోగతిని మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనులు, వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న పనులు, చేపట్టాల్సిన కొత్త ప్రాజెక్టులు, ఆయా పనులకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో మంత్రి సమగ్రంగా చర్చించారు. పనుల ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, భవనాల అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని మంత్రి స్పష్టం చేశారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, కాంట్రాక్టర్లు, అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడంతో పాటు రాష్ట్రంలోని రోడ్డు మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి పనుల సందర్భంగా ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్ పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయడంతో పాటు కొత్తగా చేపట్టాల్సిన ప్రాజెక్టులపై అవసరమైన కార్యాచరణ రూపొందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. శాఖ పరిధిలోని అన్ని పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, పనుల్లో జాప్యానికి తావులేకుండా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.



# రంగారెడ్డి



## దుర్గా నగర్‌లో రూ.7.50 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 03 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని దుర్గా నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు శ్రీనివాస ఆసుపత్రి సమీపంలో రూ.7.50 లక్షల వ్యయంతో కొత్తగా సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకారం చుట్టారు. సీసీ రోడ్డు నిర్మాణంతో స్థానికంగా రాకపోకలకు ఇబ్బందులు తొలగి, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి రానుందని నాయకులు తెలిపారు.

ఈ సందర్భంగా రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనుంజయతో పాటు టీ. ప్రేమ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కే. జగ్గు, లక్ష్మారెడ్డి, ఆంజనేయులు గౌడ్, భాస్కర్ రెడ్డి, వెంకటేష్, ప్రసాద్, రాజు, శ్రావణ్, ఈశ్వర్ పంతులు, శ్రీపాల్ రెడ్డి, ఫయాం భాయ్ తదితర కాంగ్రెస్ నాయకులు, స్థానిక బస్తీవాసులు పాల్గొన్నారు.

## ఏడేళ్లుగా వీధిలైట్లు కరువు.. చీకట్లోనే బస్తివాసుల అవస్థలు

### - ఇందిరమ్మ రాజ్యంలోనూ ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీలో తప్పని చీకటి బాధలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 03 ( వార్త వేదిక సూర్య ) :



శ్రీరామ కాలనీలోని ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ బస్తివాసులు గత ఏడు సంవత్సరాలుగా వీధి దీపాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్తీలోని ఏ ఒక్క వీధిలోనూ ఇప్పటివరకు వీధిలైట్లు ఏర్పాటు చేయలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ పరిసరాల్లో పెద్ద పెద్ద కంపెనీలు ఉన్నప్పటికీ, బస్తీ వీధుల్లో కనీసం వీధి దీపాల సౌకర్యం కల్పించకపోవడం దారుణమని బస్తివాసులు అంటున్నారు. ఏడు సంవత్సరాలుగా ఇక్కడ నివసిస్తున్నామని, వీధిలైట్ల ఏర్పాటు కోసం పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించి నప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. రాత్రి వేళల్లో వీధులు పూర్తిగా చీకటిమయం కావడంతో బయటకు రావాలంటే భయంగా ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. చీకట్లో పాములు, విష పురుగులు సంచరిస్తుండటంతో చిన్నారులు, మహిళలు, వృద్ధులు మరింత ఆందోళనకు గురవు తున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రాత్రివేళ బయటకు వెళ్లాల్సి వస్తే చీకట్లోనే వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని సంబంధిత విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీలోని అన్ని వీధుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని బస్తివాసులు కోరుతున్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యకు ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## శ్రీరామ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### - రాధాకృష్ణ వేషధారణలో చిన్నారుల సందడి.. నృత్యాలతో అలరించిన విద్యార్థులు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 03 ( వార్త వేదిక సూర్య ) :



శ్రీరామ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో కృష్ణాష్టమి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రాధాకృష్ణ వేషధారణలో ముస్తాబై నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. చిన్నారుల వేషధారణ, నృత్యాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. పిల్లల్లో చిన్ననాటి నుంచే మన పండుగలు, సంప్రదాయాలు, సంస్కృతి పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధనతో పాటు పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని ఉపాధ్యాయులు తెలిపారు. కృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు వెంకట పరమేశ్వర్, శ్రీదేవి, సుజాత, మేరీ, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాన్ని నిలబెట్టేందుకు అవతరించిన శ్రీకృష్ణుడు

### - బాలకృష్ణుడి లీలల నుంచి భగవద్గీత బోధనల వరకు.. మానవాళికి మార్గదర్శకంగా శ్రీకృష్ణుడి జీవితం

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 03 ( వార్త వేదిక సూర్య ) :

భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో శ్రీకృష్ణ జన్మాష్టమికి విశిష్టమైన స్థానం ఉంది. భాద్రపద మాసంలోని కృష్ణపక్ష అష్టమి రోజున శ్రీకృష్ణుడు అవతరించాడని పురాణాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా భక్తులు జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. అధర్మం పెరిగి ధర్మం క్షీణించిన సమయంలో దుష్టశక్తులను సంహరించి ధర్మాన్ని స్థాపించేందుకు శ్రీమహావిష్ణువు శ్రీకృష్ణుడిగా అవతరించాడని భక్తుల విశ్వాసం. మథురలో దేవకీ, వసుదేవులకు జన్మించిన శ్రీకృష్ణుడిని కంసుడి బారి నుంచి కాపాడేందుకు వసుదేవుడు యమునా నదిని దాటి గోకులానికి తీసుకెళ్లి నందుడు, యశోదల వద్ద పెంచినట్లు పురాణ కథనం.



గోకులంలో బాలకృష్ణుడి అల్లరి, వెన్న దొంగతనం, గోపికలతో చేసిన బాల్యలీలలు భక్తులను ఆకట్టుకుంటాయి. పూతన, శకటాసురుడు, తృణావర్తుడు వంటి రాక్షసులను సంహరించి ప్రజలకు రక్షణ కల్పించాడు. గోవర్ధన పర్వతాన్ని ఎత్తి గోకుల ప్రజలను కాపాడిన ఘట్టం శ్రీకృష్ణుడి దైవత్వానికి ప్రతీకగా నిలిచింది. మహాభారత కాలంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు అందించిన భగవద్గీత బోధనలు మానవాళికి మార్గదర్శకంగా నిలిచాయి. కర్తవ్యాన్ని నిర్వర్తించడం, ధర్మం కోసం నిలబడటం, ఫలితాన్ని ఆశించకుండా బాధ్యతను నిర్వహించడం వంటి విలువలను గీత ద్వారా శ్రీకృష్ణుడు బోధించాడు. జన్మాష్టమి సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక అలంకరణలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తారు. భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి అర్ధరాత్రి సమయంలో శ్రీకృష్ణ జన్మోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. చిన్నారులను బాలకృష్ణుడు, రాధ వేషధారణలో అలంకరించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. పలుచోట్ల ఉట్టి కొట్టే కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు, కృష్ణ భక్తి గీతాలతో వేడుకలు వైభవంగా కొనసాగుతాయి. ప్రేమ, భక్తి, ధర్మం, సత్యం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను సమాజానికి చాటిచెప్పిన శ్రీకృష్ణుడి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని భక్తులు పేర్కొంటున్నారు.

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో హామీలు అమలుకాలేదు





### - ధరణి వద్దంటివి.. భూ భారతి ముద్దంటివి: బీఆర్ఎస్ నేతలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 03 ( వార్త వేదిక సూర్య ) :

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిరంకుశంగా వ్యవ హరి స్తున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం మణికొండ, నెక్నాంపూర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. వెయ్యి రోజుల పాలన పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీల్లో అనేకం అమలుకు నోచుకోలేదని వారు విమర్శించారు.కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్ జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్‌ను కలిసి స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను వివరించారు. ముఖ్యంగా గత ఐదేళ్లకు సంబంధించిన నీటి వినియోగ బకాయిలను ప్రస్తుతం జారీ చేస్తున్న బిల్లుల్లో చూపించి వసూలు చేయడం సరికాదని ఫిర్యాదు చేశారు. నీటి సరఫరా బిల్లులు సక్రమంగా జారీ చేయకుండా పాత బకాయిల పేరుతో ప్రజలపై భారం మోపుతున్నారని ఆరోపించారు. కొంతమంది సిబ్బంది ప్రజలతో మితిమీరిన రీతిలో వ్యవహరి స్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం మణికొండ, నెక్నాంపూర్ ప్రాంతాల్లోని సుమారు 1,500 ఎకరాల భూములను 22-ఏ నిషేధిత జాబితాలో చేర్చడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బంది లు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ప్రజల ఆస్తి హక్కులకు భంగం కలిగించేలా రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో సమస్య మరింత జటిలమవుతోందని పేర్కొన్నారు. 22-ఏ నిషేధిత జాబితా నుంచి అర్హత ఉన్న భూములను తొలగించి ప్రజలకు తమ ఆస్తులపై హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలు, మద్దతుదారులు, సానుభూ తిపరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుని సందేశం సమాజానికి స్ఫూర్తిదాయకం

### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్



సికింద్రాబాద్, సెప్టెంబర్ 03 (వార్త వేదిక సూర్య)

శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలందరికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సెల్ అధ్యక్షులు మంద జగన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..అధర్మాన్ని నిర్మూలించి ధర్మా న్ని పరిరక్షించేందుకు శ్రీకృష్ణుడు అందించిన సందేశాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. భగవద్గీత ద్వారా శ్రీకృష్ణుడు అందించిన జీవన సారాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టుకుని సత్యం, ధర్మం మానవత్వం మార్గంలో ముందుకు సాగాలని ఆకాం క్షించారు. అదేవిధంగా శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపు కోవాలని కోరుతూ, శ్రీకృష్ణ పరమాత్మ కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.

## రెడ్డి హక్కుల కోసం సెప్టెంబర్ 8న నిరసన దీక్ష

### ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో భారీ కార్యక్రమం.. పోస్టర్ ఆవిష్కరణ

కూకట్ పల్లి, సెప్టెంబర్ 03 (వార్త వేదిక సూర్య) :

రెడ్డి సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కులు, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తెలంగాణ రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 8న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో రెడ్ల నిరసన దీక్ష నిర్వహించనున్నట్లు రెడ్డి జాగృతి రాష్ట్ర ముఖ్య నాయకులు తెలిపారు. రెడ్డి జేఏసీ, ఐక్యవేదిక, రెడ్డి జాగృతి, రెడ్డి సంఘం తెలంగాణ సంయుక్తంగా చేపట్టనున్న ఈ నిరసన దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను పాపిరెడ్డినగర్ రెడ్డి సంక్షేమ సంఘం భవనంలో ఘనంగా ఆవిష్కరించారు. రెడ్డి జాగృతి రాష్ట్ర ముఖ్య నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎసిరెడ్డి భూపాల్ రెడ్డి, చర్ల రామకృష్ణ రెడ్డి సమక్షంలో చైర్మన్ దొడ్ల రామిరెడ్డి, అధ్యక్షుడు ఎసిరెడ్డి శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, కోశాధికారి వెంకట్ రెడ్డి తదితర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. రూ.1,000 కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. రెడ్డి కార్పొరేషన్‌ను రూ.1,000 కోట్ల నిధులతో పాలకమండలితో వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రెడ్డి సమాజం కోసం కేటాయించిన 15 ఎకరాల స్థలాన్ని ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిన నేపథ్యంలో, అదే స్థలాన్ని తిరిగి రెడ్డి సమాజానికి కేటాయించాలని కోరారు. రెడ్డి సమాజం హక్కులు, ఆత్మగౌరవం, సంక్షేమం కోసం చేపడుతున్న ఈ నిరసన దీక్షను విజయవంతం చేసేందుకు తెలంగాణలోని రెడ్డి సోదరులు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. "మన హక్కుల కోసం.. మన భవిష్యత్ కోసం.. మన ఐక్యత కోసం.. మన ఆత్మగౌరవం కోసం అందరం ఒక్కటిగా ముందుకు సాగుదాం" అని శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, ముత్యం వెంకట్ రెడ్డి, వంగూరి శరత్ రెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, నర్సిరెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బాల్ రెడ్డి, రాజి రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజు రెడ్డి, రామకృష్ణ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితర రెడ్డి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## విస్తరణతో రోడ్డున పడుతున్న చిరు వ్యాపారుల బతుకులు

### జీవనోపాధికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని బండి రమేష్‌కు వినతి

కూకట్ పల్లి, సెప్టెంబర్ 04 (వార్త వేదిక సూర్య) :

రోడ్డు విస్తరణ పనులు అభివృద్ధికి బాటలు వేస్తున్నప్పటికీ.. ఎన్నో ఏళ్లుగా రోడ్డు పక్కన తోపుడు బండ్లపై వ్యాపారం చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారుల బతుకులు మాత్రం రోడ్డున పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూసాపేట డివిజన్‌లోని చిత్తారమ్మ దేవాలయం పరిసర ప్రాంతాల్లో రెండు రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. దీంతో అక్కడ చాలాకాలంగా తోపుడు బండ్లు, చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న కార్మికులు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు విస్తరణలో తమ వ్యాపార స్థలాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడటంతో తమ కుటుంబాల జీవనోపాధి ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చిత్తారమ్మ దేవాలయం పరిసర ప్రాంతాలకు చెందిన తోపుడు బండ్ల కార్మికులు, చిరు వ్యాపారులు గురువారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. రోడ్డు విస్తరణను తాము వ్యతిరేకించడం లేదని, అయితే తమ జీవనోపాధి దెబ్బతినకుండా ప్రభుత్వం, అధికారులు తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. తమ కుటుంబాల జీవనం కొనసాగేందుకు అనువైన స్థలాలు లేదా ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను కల్పించేలా అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని బండి రమేష్‌ను విజ్ఞప్తి చేశారు.



**అధికారుల దృష్టికి తీసుకెళ్తా: బండి రమేష్**

చిరు వ్యాపారులు, కార్మికుల సమస్యలను బండి రమేష్ సానుకూలంగా విన్నారు. వారి ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, జీవనోపాధి కోల్పోకుండా న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులతో పాటు చిరు వ్యాపారుల జీవనోపాధికి కూడా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఏఎంసీ ఉపాధ్యక్షులు ప్రకాష్ ముదిరాజ్, బాలరాజు, చును పాషా, గోవింద్ గౌడ్, రమణ తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన బిఆర్ఎస్ శ్రేణులు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 03 (వార్త వేదిక సూర్య)

మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు బౌద్ధనగర్ డివిజన్ సంజీవపురం పలు ప్రాంతాల్లో ఆంజనేయులు గౌడ్ అధ్వర్యంలో ఇంటి ఇంటికి తిరుగుతూ జాబ్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చిందని, వాటిని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తే బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఎన్నికల హామీలు పూర్తిస్థాయిలో అమలయ్యే వరకు ఈ ఉద్యమం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కంది నారాయణ కంది శైలజ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ వార్డు మెంబర్ మంద జగన్, శైలేందర్ రమేష్, ప్రసాద్, జక్కా హరిబాబు, చింతకింది మల్లేష్, రాజేష్ మస్తాన్ బాబా, పాక సాయి, శీలం సాయి, కొండ కిషోర్, ఉండింటి సచిన్, వినోద్, గంగపుత్ర సాయి, బీబీ చారి, యాద క్రాంతి, సుమలత సుజాత, అనసూయ గౌడ్, మానస, రేణుక, మంజుల, లత, సులోచన, సుమతి, నందిత, భవిత, సుమ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిఆర్ఎస్ నిరసన

సికింద్రాబాద్, సెప్టెంబర్ 03 (వార్త వేదిక సూర్య)



మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని ఇంటి ఇంటికి తిరుగుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాన్ని నిరసిస్తూ బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తే బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఎన్నికల హామీలు పూర్తిస్థాయిలో అమలయ్యే వరకు ఈ ఉద్యమం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కంది నారాయణ, రాజేష్ శైలేందర్, ఆంజనేయులు గౌడ్, సాయి, జగన్, సచిన్, మల్లేష్,, వినోద్ ప్రసాద్ సుజాత సుమలత, అనసూయ, రేణుక, లత ఖుషి,భూలక్ష్మి, సుమ, జయ తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా కృష్ణ జన్మాష్టమి వేడుకలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 03 ( వార్త వేదిక సూర్య ) :







నేతాజీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాధా కృష్ణుల వేషధారణలో ముస్తాబై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారులు నృత్యాలు చేస్తూ, ఉట్టి కొడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు బి. ప్రమీల మాట్లాడుతూ, శ్రీకృష్ణుడి బాల్య ఘట్టాలను గుర్తుచేసుకుంటూ విద్యార్థులతో వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెరుగుతుందని తెలిపారు విద్యా ర్థులు ఉత్సాహంగా పాల్గొనడం అభినంద నీయమన్నారు..కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, మహేశ్వర్, లక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 107
శుక్రవారం
04 సెప్టెంబర్ 2026





## బాలకృష్ణుని వేషధారణలో చిన్నారుల సందడి

సికింద్రాబాద్, సెప్టెంబర్ 03(వార్త వేదిక సూర్య)
స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపిపిఎస్) ఆర్కెపురంలో గురువారం ప్రధాన ఉపాధ్యాయురాలు బి.కల్పన అధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులను బాలకృష్ణుడు, ఈ గోపికలలా అలంక రించడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సయ్యద్ రూహి, భారతి, టి.వర్షా పాల్గొన్నారు.

## కందుకూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఎండి మైనుద్దీన్ కుమారుడు ఎండి బందగి మృతి బాధాకరం

దేవరకొండ సెప్టెంబర్ 3 (వార్త వేదిక సూర్య ):-



డిండి మండలం కందుకూరు మాజీ సర్పంచ్ మొహినోద్దీన్ గారి కుమారుడు ఎండి బంధగి నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో అకస్మాత్తుగా మరణించడం వారి మృతదేహానికి పూల మాల వేసి కుటుంబ సభ్యులకు పరామర్శించి బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వద్య రమేష్ ఆయన వెంట మాజీ సర్పంచ్ పుల్ సింగ్ నాయక్, బాలాజీ నాయక్ బీ ఆర్ఎస్ నాయకులు సూరి ఉన్నారు

## గోలి చంద్రయ్య మృతి చాల బాధాకరం

దేవరకొండ సెప్టెంబర్ 3 ( వార్తా వేదిక సూర్య):-



చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడు గ్రామానికి చెందిన గోలి చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి చంద్రయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిపారు, అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చెసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ ఈ కార్యక్రమంలో నాదిరి శ్రీశైలం,కోనేడి పోషయ్య,మహ్మద్,షంషోద్దీన్,అనుమంతుల వెంకటయ్య, రమేష్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఎండీ బందగీ మృతి బాధాకరం

### --బందగీ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ సెప్టెంబర్ 3 (వార్తా వేదిక సూర్య ):-



డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన సీపీఐ నాయకులు ఎండీ మైనోద్దీన్ కుమారుడు ఎండీ.బందగీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం కందుకూరు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎండీ బందగీ మృతదేహానికి రమావత్ రవీంద్ర కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు.అనుకోని రీతిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడిని కోల్పోవడం ఎంతో విషాదకరమని అన్నారు. బందగీ మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.బందగీ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని రవీంద్ర కుమార్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు, సర్పంచ్ మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ఉప్పుగంటి అంజల్ రావు, పేట వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి బోనాలు

### అమ్మవారికి బోనలు సమర్పించిన గ్రామస్తులు

### గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్



మహేశ్వరం: సెప్టెంబర్ 3 వార్త వేదిక సూర్య
మహేశ్వరం మండల కేంద్రంలో శ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు మంగళవారం అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ ఆధ్వర్యంలో ఈ బోనాల జాతరను వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగ సందర్భంగా ఉదయం నుండే మహిళలు పసుపు, కుంకుమతో, కొత్త చీరలతో, పూలతో అలంకరించిన బంగారు బోనాలను నెత్తిన ఎత్తుకుని డప్పు వాయిద్యాలు, పోతురాజుల నృత్యాలు, కోలాటాల నడుమ భక్తి పారవశ్యంతో ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మునగపాటి నవీన్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోరల రమేష్ , కర్రోళ్ల చంద్రయ్య, అంబయ్య యాదవ్, సుదర్శన్ యాదవ్, కాకి ఈశ్వర్ , మహేందర్ ముదిరాజ్, ఏట్టయ్య, గ్రామ పెద్దలు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి శూన్యం



### రైతులతో కలిసి కందుకూరు చౌరస్తాలో బీఆర్ఎస్ భారీగా నిరసన

### రైతులకు సామాన్య ప్రజలకు చుక్కలు చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### కందుకూరు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్

కందుకూరు, సెప్టెంబర్ 03, వార్త వేదిక సూర్య
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనగా కందుకూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 100 రోజుల గ్యారంటీ కార్డులను ప్రజలకు పంచిపెట్టి, హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కందుకూరు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతులకు ఇచ్చిన హామీలు, పథకాల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు.కాంగ్రెస్ 100 రోజుల గ్యారంటీ కార్డులో ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తుచేస్తూ.. 1000 రోజుల పాలనలో వ్యవసాయంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమం, అభివృద్ధి తదితర అన్ని రంగాల్లో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు."100 రోజుల్లో హామీల అమలు చేస్తామని చెప్పి.. 1000 రోజులు గడిచినా ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. హామీలు అమలు చేసే వరకు ప్రజల తరఫున బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుంది" అని నాయకులు స్పష్టం చేశారు. రైతులు, ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కందుకూరు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్, మహేశ్వరం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, కందుకూరు పిఎస్ఎస్ చైర్మన్ చంద్రశేఖర్, మహేశ్వర పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, లేమూరు సర్పంచ్ మేఘనాథ్ రెడ్డి, దామోదర్ గౌడ్, మహేందర్, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్బరీ సాగు, పట్టు పరిశ్రమపై అవగాహన సదస్సు

### సరస్వతిగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి

### ముఖ్య అతిథులుగా సెరికల్చర్ ఏడీ మహిపాల్ సెరికల్చర్ సైంటిస్ట్ నందన్

### మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ లికంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి



మహేశ్వరం సెప్టెంబర్ 03, వార్త వేదిక సూర్య
మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం సరస్వతిగూడ గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో, సెరికల్చర్ (పట్టు పరిశ్రమ) శాఖ ఆధ్వర్యంలో మల్బరీ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెరికల్చర్ ఏడీ మహిపాల్ సెరికల్చర్ సైంటిస్ట్ నందన్ మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్బరీ పండు వల్ల గుండె జబ్బులు రాకుండా ఉంటాయని, గుండెకు రక్త ప్రసరణ బాగా జరుగుతుందని, జీర్ణక్రియ సజావుగా జరగడానికి ఎంతో దోహదపడుతుందని, ఇంకా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.మల్బరీని కేవలం పండ్ల కోసమే కాకుండా, పట్టు పురుగుల పెంపకానికి వినియోగిస్తే రైతులకు అధిక లాభాలు వస్తాయని అన్నారు. పట్టు పురుగుల పెంపకానికి ప్రభుత్వం షెడ్ల నిర్మాణానికి, మల్బరీ తోటలకు డ్రిప్ పరికరాలకు సబ్సిడీ అందిస్తోందని, రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం పొలాల్లోకి వెళ్లి తెగుళ్లు సోకిన మల్బరీ చెట్లను పరిశీలించి, వాటికి అవసరమైన మందులను సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ ఢిల్లీ శ్రీధర్, రైతులు కాల్వ శ్రీనివాస్, కంబాలపల్లి రాజిరెడ్డి, బుసరమోని యాదగిరి, అంజయ్య, రజనీకాంత్, కళ్యాణ్, మల్లేష్, కంబాలపల్లి కరుణాకర్ రెడ్డి, పాండురంగారెడ్డి, గోపిరెడ్డి రవీందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కాల్వ ఇంద్రసేన, దర్శన్, మల్లెపు శ్రీను, బసరమోని జంగయ్య, మాదారమోని శ్రీరాములు, జంగయ్య, బుసరామోని రఘు, సత్యం, జస్వంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా శ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి బోనాలు

### అమ్మవారికి బోనలు సమర్పించిన గ్రామస్తులు

### గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్

మహేశ్వరం సెప్టెంబర్ 3 వార్త వేదిక సూర్య :
మహేశ్వరం మండల కేంద్రంలో శ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు మంగళవారం అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ ఆధ్వర్యంలో ఈ బోనాల జాతరను వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగ సందర్భంగా ఉదయం నుండే మహిళలు పసుపు, కుంకుమతో, కొత్త చీరలతో, పూలతో అలంకరించిన బంగారు బోనాలను నెత్తిన ఎత్తుకుని డప్పు వాయిద్యాలు, పోతురాజుల నృత్యాలు, కోలాటాల నడుమ భక్తి పారవశ్యంతో ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మునగపాటి నవీన్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు సర్పంచ్ తెలిపారు.
అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోరల రమేష్ , కర్రోళ్ల చంద్రయ్య, అంబయ్య యాదవ్, సుదర్శన్ యాదవ్, కాకి ఈశ్వర్ , మహేందర్ ముదిరాజ్, ఏట్టయ్య, గ్రామ పెద్దలు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# నల్లగొండ



## జి.ఓ.నెంబర్.97 ను ఉపసంహరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కేటీఆర్‌కు విద్యార్థుల వినతి

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 3 (వార్తా వేదిక సూర్య )
నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రధాన గేటు వద్ద తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యార్థుల ప్రతినిధులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. జి.ఓ నెంబర్ 97 కారణంగా నల్గొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళనలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మూడేళ్ల డిప్లొమా కోర్సు కొనసాగింపు, ఈసిఈటి ద్వారా బి.టెక్ లేటరల్ ఎంట్రీ, ఎస్బిటెట్ పరిధి, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై స్పష్టత కల్పించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జి.ఓ.నెంబర్.97 ను ఉపసంహరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కేటీఆర్‌ను కోరారు. అదేవిధంగా, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో అవుట్‌సోర్సింగ్ నియామకాల ప్రక్రియలో అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని ఆరోపిస్తూ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు వాడపల్లి నవీన్ కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు.నియామకాల్లో పారదర్శకత, రోస్టర్ విధానం, అర్హతలు, ప్రభుత్వ నిబంధనలు పాటించారా అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. విద్యార్థుల సమస్యలపై కేటీఆర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు విద్యార్థి ప్రతినిధులు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేలా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని విద్యార్థి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్ యూనియన్ నాయకులు అనుముల సురేష్, ఎంజియు టిఆర్ఎస్వి అధ్యక్షులు వాడపల్లి నవీన్ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండీ బందగీ మృతి బాధాకరం

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 3 ( వార్త వేదిక సూర్య ):-



డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన సీపీఐ నాయకులు ఎండీ మైనోద్దీన్ కుమారుడు ఎండీ.బందగీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాద కరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ అన్నారు గురువారం కందుకూరు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎండీ బందగీ మృతదేహానికి కేతావత్ బీల్యా నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు.అనుకోని రీతిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడిని కోల్పోవడం ఎంతో విషాదకరమని అన్నారు. బందగీ మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.బందగీ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని కేతావత్ బీల్యా నాయక్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సూరి ,హరి నాయక్, జైపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

గట్టుప్పల.సెప్టెంబర్ 3.వార్త వేదిక సూర్య:



గట్టుప్పల మండలం లోని అంతపేట గ్రామంలో డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. లచ్చుమ్మ గూడెం నుండి అంతంపేట వరకు 10.76 కోట్ల నిధులతో అంతంపేట నుండి శివన్న గూడెం వరకు 13.50 కోట్ల నిధులతో నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మధ్యలో ఆగిపోయిన తమ ఇండ్ల నిర్మాణా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకవెళ్లగా.స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన సొంత నిధుల నుండి నిర్మాణ పనులకు ఐదుగురికి లక్ష చొప్పున ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విరమల్ల శ్రీశేలం, రాష్ట్ర నాయకులు జక్కిలి ఐలయ్య యాదవ్, సర్పంచ్ లు చందా శ్రీలత వెంకటేశం, నామని జగన్నాధం,బిమానవల్లి రామయ్య,కాంగ్రెస్ నాయకులు కంచుకట్ల సంపత్,కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రావుల రమేష్, రాపోలు యాదగిరి,మాధగాని వెంకటేష్,శేఖర్,దోర్నాల భరద్వాజ్ నేత, ,దామోదర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## నాగర్‌కర్నూల్



### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**- యాదవ హక్కుల పోరాట సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నేతల ఆంజనేయులు యాదవ్**

నాంపల్లి, సెప్టెంబర్ 3:(వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి మండల పరిధిలోని పెద్దాపురం గ్రామానికి చెందిన మొగిళ్ళబోని పెద్దయ్య (70) ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నేతాల ఆంజనేయులు యాదవ్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చి, మనోధైర్యాన్ని కల్పించిన ఆయన.. అనంతరం రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లెల సైదులు, వార్డు సభ్యులు డోటీ పరమేష్, గుండెబోయిన శ్రీను, గ్రామ పెద్దలు జిల్లెల్ల లింగయ్య, యాదయ్య, శంకరయ్య, మల్లయ్య, రమేష్ పాల్గొన్నారు.

### కొండమల్లెపల్లిలో రేపు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటావార్పు

దేవరకొండ సెప్టెంబర్ 3 (వార్తా వేదిక సూర్య ):-

కొండమల్లెపల్లి అంబేద్కర్ చౌరస్తాలో రేపు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించనున్నట్లు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు గురువారం కొండమల్లెపల్లి పట్టణంలో వంటావార్పు స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నప్పటికీ మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం 10:00 గంటలకు కొండమల్లెపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వంటావార్పు కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ నియోజకవర్గంలోని మహిళలు, వికలాంగులు, మాజీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు.

### ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడి గా కమ్మం రాంబాబు నియామకం

గట్టుప్పల సెప్టెంబర్ 3.వార్త వేదిక సూర్య:

గట్టుప్పల గ్రామ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. గట్టుప్పల మండల కమిటీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు భీమనపల్లి శంకర్ ఆధ్వర్యంలో దుబ్బాక మల్లేష్ అధ్యక్షత జరిగిన సమావేశంలో నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. నూతన గ్రామశాఖ అధ్యక్షులుగా కమ్మం రాంబాబు అధికార ప్రతినిధిగా దుబ్బాక మహేందర్ ప్రధాన కార్యదర్శి గా కమ్మం రాకేష్, ఉపాధ్యక్షులు గా మొద్దు నవీన్,దుబ్బక మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా ఎన్నికున్నారు.అనంతరం గట్టుప్పల్ మండల ఎమ్మార్పీఎస్ ను అందరం ఐక్యంగా మరింత బలోపేతం చేస్తామని బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి ఖమ్మం రాజశేఖర్ ,ఎంజూ మండల అధ్యక్షులు తలారి సాయిలు, అధికార ప్రతినిధిగా భీమనపల్లి సైదులు జిల్లా నాయకులు బరిగేలా లింగయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

### పదవి విరమణ అభినందన సభలో పాల్గొన్ - టి పి సి సి ఎస్ సి డిపార్ట్మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ యేకుల రాజారావు

**తెలుగు ఉపాధ్యాయురాలు ఎర్ర వెంకటమ్మ కి ఘనంగా వీడ్కోలు**

దేవరకొండ సెప్టెంబర్3 (వార్త వేదిక సూర్య ):-



పీ.ఏ.పల్లి మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( జెడ్ పి హెచ్ ఎస్ ) లో తెలుగు ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న ఎర్ర వెంకటమ్మ పదవీ విరమణ . గురువారం స్థానిక ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో టి పి సి సి ఎస్ సి డిపార్ట్మెంట్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ ఏకల రాజారావు పాల్గొని మాట్లాడుతూ వెంకటమ్మ ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధతతో, అంకితభావంతో పనిచేశారని, ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని తెలుగు భాషపై ఆమెకున్న మక్కువ, విద్యార్థుల పట్ల చూపిన ఆప్యాయత ఎప్పటికీ మరువలేనిదని డాక్టర్ రాజారావు అన్నారు అనంతరం ఆమెను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి మేమెంటో అందజేశారన్నారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యేకుల సురేష్, మాల మహానాడు కొండమల్లెపల్లి మండల అధ్యక్షులు అన్ని మల్ల సురేష్, చేపూరి మురళి, గ్రామ సర్పంచ్, వివిధ హోదాలో ఉన్న అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

# రైతన్నల కోసం పాదయాత్ర చేస్తా : కేటీఆర్

**సెప్టెంబర్ 14లోపు సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల షెడ్యూల్ ఇవ్వాలి**

**లేకుంటే వేలాది మంది రైతులతో కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర**

**2003లో కేసీఆర్ పోరాట స్ఫూర్తితో మరో ఉద్యమానికి సిద్ధం**



నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 3 (వార్తా వేదిక సూర్య )

రైతన్నల పంటలను కాపాడేందుకు మరోసారి పోరాటానికి సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద రైతుల పంటలు ఎండిపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. సెప్టెంబర్ 14లోపు ఎడమ కాలువకు నీటిని ఎప్పుడు, ఎంత మేరకు విడుదల చేస్తారో స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. గడువులోగా స్పందించకపోతే వేలాది మంది రైతులతో కలిసి కోదాడ నుంచి హాలియా వరకు స్వయంగా పాదయాత్ర చేపడతానని ప్రకటించారు. మిర్యాలగూడ రైతు మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ..సాగర్‌లో ప్రస్తుతం 180 టీఎంసీల నీరు ఉన్నప్పటికీ ఎడమ కాలువ రైతులకు చుక్క నీరు ఇవ్వకపోవడం దారుణమన్నారు. నీళ్లు లేక కాదు.. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఈ సీజన్‌లో నీటిని విడుదల చేసే అవకాశం పూర్తిగా ఉన్నప్పటికీ ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.

కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ వ్యవసాయ రంగం దేశానికే ఆదర్శంగా నిలిచిందని కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ అన్నపూర్ణగా, ధాన్య భాండాగారంగా మారిందని చెప్పారు. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వరి ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచిందని, తెలంగాణ రైస్‌బౌల్‌గా పేరుగాంచిన మిర్యాలగూడ పచ్చని మాగాణాలతో కళకళలాడిందని తెలిపారు. కానీ నేడు అదే ప్రాంతంలో రైతులు తమ పంటలకు నీళ్లు కావాలని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. మిర్యాలగూడ మాత్రమే కాకుండా హుజూర్‌నగర్, నాగార్జునసాగర్, కోదాడ, సూర్యాపేట, నల్లగొండ, నకిరేకల్ సహా సాగర్ ఎడమ కాలువ కింద ఉన్న రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉందన్నారు. కేసీఆర్ పాలనలో ధీమాగా వ్యవసాయం చేసిన రైతులు నేడు పంటలు ఎండిపోతుంటే నీళ్లు వస్తాయో రావో తెలియని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికలకు ముందు రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. రెండు లక్షల రుణమాఫీ, రైతులకు పెరిగిన ఆర్థిక సాయం, కౌలు రైతులకు మద్దతు, పంటలకు బోనస్ వంటి హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు వాటిని విస్మరించిందని ఆరోపించారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి రైతులను మభ్యపెట్టారని మండిపడ్డారు.

రైతులు కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే నేడు మోసపోయామని భావించే పరిస్థితి వచ్చిందని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారి కళ్ల ముందే పంటలు ఎండిపోతున్నా స్పందించడం లేదని విమర్శించారు.సాగర్ ఎడమ కాలువ రైతుల సమస్య కోసం 2003లో కేసీఆర్ చేపట్టిన కోదాడ-హాలియా పాదయాత్రను కేటీఆర్ గుర్తుచేశారు. అప్పటి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి రైతులకు నీరు విడుదల చేయించడంలో కేసీఆర్ విజయం సాధించారని చెప్పారు. అదే పోరాట స్ఫూర్తితో ఇప్పుడు మరోసారి రైతుల కోసం పాదయాత్రకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు."సెప్టెంబర్ 14లోపు ఎడమ కాలువకు నీటిని ఎప్పుడు విడుదల చేస్తారు? ఎన్ని తడులకు నీళ్లు ఇస్తారు? ఎంత మేరకు నీరు అందిస్తారు? అనే విషయాలపై స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలి. లేకుంటే వేలాది మంది రైతులతో కలిసి కోదాడ నుంచి హాలియా వరకు నేనే స్వయంగా పాదయాత్ర చేస్తా" అని కేటీఆర్ స్పష్టం చేశారు.నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో సాగర్ ఆయకట్టు రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు, నీటిపారుదల శాఖ రైతుల ఆవేదనను అర్థం చేసుకుని వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. రైతులను అనిశ్చితిలో ఉంచకుండా పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.రైతులకు అండగా కేసీఆర్ ఉన్నారని, బీఆర్ఎస్ మొత్తం రైతాంగం పక్షాన నిలుస్తుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. అసెంబ్లీలోనూ రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అక్కడ సమాధానం రాకపోతే ప్రజాక్షేత్రంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు."రైతుల కళ్ల ముందే పంటలు ఎండిపోతుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. నీళు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి. ప్రభుత్వం స్పందించకపోతే కేసీఆర్ స్ఫూర్తితో రైతన్నలతో కలిసి పాదయాత్ర చేసి వారి హక్కుల కోసం పోరాడతాం" అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## నాంపల్లి గాంధీజీ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**- శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో అలరించిన విద్యార్థులు**

**- పండుగలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను భావితరాలకు అందిస్తాయి....**

**- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు**



నాంపల్లి సెప్టెంబర్ 03(వార్త వేదిక సూర్య)

నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు గురువారం నాడు ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికలు, గొల్లభామల వేషధారణలో సందడి చేసి ఆకట్టుకున్నారు. చిన్నారుల వేషధారణ, ఉట్టికొట్టే కార్యక్రమం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని శ్రీకృష్ణాష్టమి విశిష్టతను ప్రతిబింబించేలా సాంస్కృత కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా చండూరు మున్సిపల్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడంతోపాటు, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పండుగల ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను ప్రతి ఒక్కరు భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

దేవరకొండ సెప్టెంబర్ 3 ( వార్త వేదిక సూర్య ):-

కొండమల్లెపల్లి మండల పరిధిలోని ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు వర్ధమాన గూడెం గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారు హాజరై లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రణీత మంతు నాయక్, ఉప సర్పంచ్ వెంకటమ్మ, ఫకీర్‌పురం ఉప సర్పంచ్ బోడా, ఫకీర్‌పురం మాజీ ఉప సర్పంచ్ జగదీష్, వార్డు సభ్యులు రాములు, లక్ష్మి, గ్రామ పెద్దలు కటి వెంకన్న, డీలర్ విజేయ్,శ్రీను, కిషన్, మోహన్, గణేష్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### నల్లగొండ లో భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 3 (వార్తా వేదిక సూర్య )



నల్లగొండ ఎఫ్.సి.ఐ కాలనీలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తుకుని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు, భక్తుల సందడి మధ్య పండుగ వాతావరణం నెలకొంది. కాలనీ ప్రజలు అందరు పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.పొలాగని మల్లయ్య గౌడ్,నకరికంటే యాదయ్య గౌడ్,కారింగు శంకరయ్య గౌడ్, మల్లికంటి సంతోష్, కారింగు వెంకటేష్ గౌడ్, సంపత్ వెంకన్న, చెనగాని రాము గౌడ్, రాము నరేష్, నగేష్,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెక్కు అందజేత

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 3 (వార్తా వేదిక సూర్య )



గుర్రంపోడు మండలం లోని లక్ష్మీ దేవి గూడెం గ్రామానికి చెందిన జెల్ల చామయ్య కుటుంబ సభ్యులకు, బజాజ్ గోల్డ్ లోన్ నల్గొండ బ్రాంచ్ సిబ్బంది ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసి, రూ.50000/- చెక్కును ఏరియా మేనేజర్ రాము, బ్రాంచ్ సిబ్బంది మాలతి, జానయ్య, నరేష్, అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ..బజాజ్ గోల్డ్ లోన్ నల్గొండ బ్రాంచ్ లో గోల్డ్ లోన్ తీసుకుంటే కేవలం 399/- రూ,, కి 50000/- రూపాయలు కవరేజ్ గల లైఫ్ ఇన్సూరెన్స్ ఉందని. కస్టమర్ కి ఏదైనా కారణం వలన మరణం(ఆక్సిడెంట్ ప్రమాదం జరిగిన లేదా అనారోగ్యం మరణించిన ) మా బజాజ్ గోల్డ్ లోన్ లో ఇన్సూరెన్స్ కవరేజ్ మొత్తం లోన్ లో కానీ నామినీకి గాని క్లెయిమ్ సెటిల్ అవుతుందని" తెలిపారు. ఇప్పటి వరకు నల్లగొండ బజాజ్ గోల్డ్ లోన్ బ్రాంచ్ ద్వారా నాలుగు కుటుంబాలకు ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసి అండగా నిలిచిందని బ్రాంచ్ సిబ్బంది తెలిపారు.

# బీఆర్ఎస్‌కు షాక్.. కాంగ్రెస్‌లోకి పలు కుటుంబాలు



**మండల పార్టీ అధ్యక్షుడు నెర్మటి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పీఏ పల్లి మండలం అజ్మాపురం కొట్టాలగడ్డ తండాలో భారీ చేరికలు**

**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరిక**

**పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలి ఎమ్మెల్యే బాలు నాయక్**

దేవరకొండ సెప్టెంబర్ 3 ( వార్త వేదిక సూర్య ):-

పీఏ పల్లి పీఏ పల్లి మండల పరిధిలోని అజ్మాపురం గ్రామ పరిధిలోని కొట్టాలగడ్డ తండాలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలో తమకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, తమ సమస్యలను పట్టించుకునే నాయకుడు కూడా లేకపోయేవారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. తమ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడంతో పాటు కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు.

ప్రజా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి బాలు నాయక్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలికారు. కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ కొట్టాలగడ్డ తండాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అందరూ ఐక్యతతో, సమన్వయంతో పనిచేసినప్పుడే పార్టీ మరింత బలోపేతం అవుతుందని గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని పటిష్టంగా ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బాలు నాయక్ గారు అన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని, గ్రామాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు తాను అందుబాటులో ఉంటానని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన పలు కుటుంబాల ప్రతినిధులు

జాటావత్ మోహన్, కత్తుల రవీందర్, కత్తుల అరుణ, జటావత్ రేణుక, జటావత్ శ్రీరామ్, జటావత్ లలిత, జటావత్ బాబురావు, జటావత్ చిట్టి, జటావత్ రాము, జటావత్ సింధు, జటావత్ జై రామ్, జటావత్ రోజా, తదితరులు ఎమ్మెల్యే బాలు నాయక్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈయొక్క కార్యక్రమంలో చందంపేట మండల అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు బిక్కు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సన్నాయిల ఉమామహేశ్వర్, శివర్ల శ్రీనయ్య, సుక్కు నాయక్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 107
శుక్రవారం
04 సెప్టెంబర్ 2026



మహబూబ్‌నగర్



## పెద్దదగడలో రైతుల సమస్యలపై బీఆర్ఎస్

సెప్టెంబర్ 03వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :

పెద్దదగడలో బీఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి పంట పొలాల్లో ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. రైతు భరోసా, సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని, ఎరువుల కోసం రైతులు క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 03 ( వార్త వేదిక సూర్య ) :



బిజినపల్లి మండల పరిధిలోని కారుకొండ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని వేషాధారణలో ఆలూరి అక్షిత్ ,గోపికలుగా నక్షత్ర, నిషిక,సాన్వి మరియు విద్యార్థులందరూ కోలాటాలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు ఇంద్రాణి, భాగ్యలక్ష్మి శ్రీకాంత్, రాధాకృష్ణారెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు, లావణ్య వార్డు మెంబర్ బొంపల్లి హైమావతి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ అడ్మిషన్లకు సెప్టెంబర్ 9 వరకు గడువు పెంపు...

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 3 (వార్త వేదిక సూర్య ):

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2026--27 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల గడువును సెప్టెంబర్ 9, 2026 వరకు పొడిగించినట్లు ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. రాజేంద్ర ప్రసాద్, కోఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్. కిషోర్ కుమార్ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

బీఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీ కోర్సుల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలలో ప్రవేశం పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్మీడియట్, రెండేళ్ల ఐటీఐ లేదా డిప్లొమా పూర్తి చేసిన అభ్యర్థులు సెప్టెంబర్ 9లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఉద్యోగులు, గృహిణులు, చదువును మధ్యలో నిలిపివేసినవారు, ఉన్నత విద్యను కొనసాగించాలనుకునేవారికి ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ చదివే మంచి అవకాశం ఉందన్నారు.

అదేవిధంగా డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరాల్లో చదువుతున్న విద్యార్థులు తమ కోర్సు ఫీజులను కూడా సెప్టెంబర్ 9లోగా ఆన్‌లైన్‌లో చెల్లించాలని సూచించారు. అడ్మిషన్లు, ఫీజులు, ఇతర వివరాల కోసం 7382929757 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు..

### జడ్చర్ల అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 3 (వార్త వేదిక సూర్య ):



అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. గ్రామ పర్యటనలో భాగంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి రూ.30 లక్షల మూడ నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. చర్లపల్లి--గంగాపూర్ మధ్య మిగిలిన రహదారి నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.

గతంలో జడ్చర్లకు రావాల్సిన మూడ నిధులు ఇతర ప్రాంతాలకు మళ్లించారని విమర్శించారు. ప్రస్తుతం మూడ నిధుల్లో 30 శాతం నియోజకవర్గానికి తీసుకువచ్చినట్లు తెలిపారు. బాలానగర్ మండలంలో ఎచ్ ఎమ్ డి ఏ నిధులతో రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు.

జడ్చర్లలో విద్యా రంగ అభివృద్ధికి ట్రైబల్ ఐఐఐటి , యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, నవోదయ విద్యాలయం మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. విద్య, వైద్యం, రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధితో జడ్చర్లను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.

# ప్రజా పాలనకు 1000 రోజుల విజయోత్సవం



చిన్నచింతకుంటలో ఘనంగా కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన సంబరాలు

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 3(వార్త వేదిక సూర్య ):

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రజా పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చిన్నచింతకుంట మండలం, టౌన్‌లో నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంర్ ) పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 1000 రోజుల పాలనలో ప్రభుత్వం అమలు చేసిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడంతో పాటు దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని జీఎంర్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ 1000 రోజుల పాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు.

# గర్జించిన రైతు గర్జన..





కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ రైతుల నిరసన

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 3 (వార్త వేదిక సూర్య):

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన 'బాకీ కార్డుల' కార్యక్రమంలో భాగంగా నవాబుపేట మండల కేంద్రంలో గురువారం 'రైతు గర్జన' కార్యక్రమాన్ని నిర్వహించారు. సెప్టెంబర్ 1 నుంచి 8వ తేదీ వరకు వారం రోజుల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాల్లో భాగంగా ఈ రైతు గర్జన నిర్వహించినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. స్థానిక స్టార్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో రైతులకు ఎదురవుతున్న సమస్యలు, రైతు బీమా, రైతుబంధు, యూరియా కొరత, 22ఏ నిషేధిత భూముల సమస్యలపై ఆయన మాట్లాడారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నవాబుపేట మండలంలోని రైతులు భారీ సంఖ్యలో హాజరై తమ సమస్యలను వినిపించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదిగలే తొలి జర్నలిస్టులు..



తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి.

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 3 (వార్త వేదిక సూర్య):

మాదిగలే సృష్టిలో తొలి జర్నలిస్టులని, అలాంటి జర్నలిస్టుల హక్కులను రాజకీయ పార్టీలు, సంఘాలు అణిచివేస్తున్నాయని తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి సురేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మహబూబ్‌నగర్ అంబేద్కర్ కళాభవన్‌లో ఫోరం 3వ రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 12న హైదరాబాద్ కోఠిలోని బీసీసీ భవన్‌లో నిర్వహించే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు బూర్గుల నాగేందర్ మాదిగ పిలుపు మేరకు సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేస్తున్నామని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మాదిగ జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రూ.10 లక్షల 'జర్నలిస్టు బంధు' సాయం, ఉచిత కార్పొరేట్ వైద్యం, రూ.కోటి బీమా, 60 ఏళ్లు దాటిన వారికి నెలకు రూ.25 వేల పెన్షన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. ఏ రాజకీయ పార్టీకి అనుబంధం లేకుండా జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యంగా ఫోరం పనిచేస్తుందని స్పష్టం చేశారు. మహాసభలకు మాదిగ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు బండి విజయకుమార్, పసుల శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా కన్వీనర్ పుల్లగళ్ళ శ్రీధర్, జిల్లా కన్వీనర్ కే. శ్రీనివాస్, కో-కన్వీనర్ లింగగళ్ళ నరసింహులు, సీనియర్ జర్నలిస్టు కొమ్ము దామోదర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ దగా పాలనపై కదం తొక్కిన గులాబీ సైన్యం

## చిన్నచింతకుంటలో రైతులతో కలిసి బీఆర్ఎస్ భారీ నిరసన ర్యాలీ..

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 3 (వార్త వేదిక సూర్య ):



కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పాలనపై నిరసనగా దేవరకద్ర నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు కదం తొక్కాయి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ చిన్నచింతకుంట మండల కేంద్రంలో రైతులతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీ ప్రదర్శన ర్యాలీలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.



## ఉద్యానవన రంగంతో యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు..

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 3 (వార్త వేదిక సూర్య):




ఉద్యానవన రంగం ద్వారా యువతకు ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి, పారిశ్రామిక అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని మోజర్ల హార్టికల్చర్ కళాశాల ప్రొఫెసర్, అసోసియేట్ డీన్ డా. వీణ జోషి అన్నారు. డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్చర్ల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉపన్యాస కార్యక్రమంలో ఆమె ముఖ్య వక్తగా పాల్గొని ఉద్యానవన సాగు, ఉపాధి అవకాశాలు, ఆరోగ్య ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాలలో ప్రవేశపెట్టిన ఏఈ డీపీ --హార్టికల్చర్ అండ్ ల్యాండ్‌స్కేపింగ్ కోర్సు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. పండ్లు, కూరగాయలు, పుష్పాలు, ఔషధ, సుగంధ మొక్కల సాగుతో పాటు నర్సరీల నిర్వహణ, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీలో యువత స్వయం ఉపాధి పొందవచ్చని తెలిపారు. సేంద్రీయ సాగు ప్రాధాన్యతను వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. బి. నర్మద వివరించగా, పర్యావరణహిత సాగు ద్వారా నేల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ సాధ్యమని తెలంగాణ బొటానికల్ గార్డెన్ సమన్వయకర్త డా. బి. సదాశివయ్య తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ బొటానికల్ గార్డెన్‌ను సందర్శించి మొక్కలు నాటడంతో పాటు కాక్టస్ హౌస్, షేడ్ నెట్ హౌస్‌లను పరిశీలించారు.

## ఉత్తమ అధ్యాపకుడిగా డాక్టర్ వేముల శ్రీనివాసులు ఎంపిక..

### విద్యా, సాహిత్య రంగాల్లో విశిష్ట సేవలు..

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 3(వార్త వేదిక సూర్య ):



డాక్టర్ బి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), జడ్చర్ల కామర్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, విభాగాధిపతి డాక్టర్ వేముల శ్రీనివాసులు ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికయ్యారు. విద్యా, బోధనా, సాహిత్య రంగాల్లో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ ఎంపిక జరిగింది.

నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం రామ్‌రెడ్డిపల్లి గ్రామంలో 1969 మే 17న జన్మించిన డాక్టర్ శ్రీనివాసులు 1995లో ఎం.కాం పూర్తి చేసి అదే ఏడాది ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. 2001లో నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కామర్స్ జూనియర్ లెక్చరర్‌గా, 2010లో శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ డిగ్రీ లెక్చరర్‌గా సేవలందించారు. అనంతరం మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసి, 2024 జూలై 31 వరకు అక్కడ విధులు నిర్వహించారు.

ప్రస్తుతం జడ్చర్ల డాక్టర్ బి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా, విభాగాధిపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన కామర్స్ విద్యను అందించడంతో పాటు, కామర్స్‌కు సంబంధించిన నాలుగు పాఠ్య గ్రంథాలను రచించి ప్రచురించారు. తెలంగాణ ఉద్యమ గీతాలు, వ్యతిరేక గేయాలు, కవితలు రచించి సాహిత్య రంగంలోనూ తనదైన ముద్ర వేశారు.

డాక్టర్ వేముల శ్రీనివాసులు ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపిక కావడంపై కళాశాల ప్రిన్సిపల్ సుకన్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నర్మద, అధ్యాపకులు రాఘవేంద్రరెడ్డి, ప్రవీణ్‌కుమార్, సూరయ్య, నర్సింహులు, సులేమాన్, సదాశివయ్య, నర్సింగరావు, వెంకటయ్య, ఆంజనేయులు తదితరులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# క్యాంప్ కార్యాలయంపై బీజేపీ దాడి హేయమైన చర్య

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 2 (వార్త వేదిక సూర్య):** భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడటం హేయమైన చర్య అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బుధవారం భువనగిరి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

క్యాంప్ కార్యాలయంపై దాడి చేయడం రాజకీయ చర్య కాదని, ప్రజాస్వామ్యంపై దాడిగా భావించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయంగా విమర్శలు చేసుకోవాలి తప్ప దాడులు, హింసకు పాల్పడటం ప్రజాస్వామ్య సంస్కృతి కాదన్నారు. మారణాయుధాలతో క్యాంప్ కార్యాలయంపై దాడి చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా వేదిక అని, భువనగిరిలో ఇలాంటి దాడుల సంస్కృతి గతంలో లేదన్నారు. బీజేపీ నాయకత్వంపై విమర్శలు చేస్తూ ఢిల్లీ నుంచి అమిత్ షా ఆదేశాలతో బండి సంజయ్, ఇతర బీజేపీ నాయకులు గుండా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ శ్రేణులు ఇప్పటివరకు సంయమనం పాటించాయని, తమ ఓపికను బలహీనతగా భావించవద్దని హెచ్చరించారు. హద్దులు దాటితే ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే గట్టిగా సమాధానం చెబుతామని అన్నారు.

నల్గొండలో ఇటీవల మంత్రి ఇంటిపై జరిగిన దాడిని కూడా ఎమ్మెల్యే ప్రస్తావించారు. బీజేపీ హింసాత్మక రాజకీయాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. ఘటన అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటించారని, క్యాంప్ కార్యాలయాన్ని గోపంచకంతో శుద్ధి చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హింసకు ఎప్పటికీ తలొగ్గదని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్‌పై ఎమ్మెల్యే విమర్శలుబీఆర్ఎస్ చేపడుతున్న "తెలంగాణలో 1000 రోజుల దగా" కార్యక్రమంపై కూడా ఎమ్మెల్యే విమర్శలు చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే అబద్ధాలు, అసత్య ప్రచారాలను మానుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన వైఫల్యాలకు బీఆర్ఎస్ సమాధానం చెప్పాలని, ప్రజా సమస్యలపై చర్చించకుండా రాజకీయ నాటకాలకు తెరతీయడం సరికాదన్నారు.

కేసీఆర్ ప్రజా సమస్యలకు దూరంగా ఉంటున్నారని విమర్శించిన ఎమ్మెల్యే, ప్రజల కోసం పనిచేయని ఆయన నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. "అబద్ధాలకు అడ్రస్ అంటేనే బీఆర్ఎస్" అంటూ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో నిర్మాణాత్మక విమర్శలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని, అయితే హింస, దాడులు, బెదిరింపులను మాత్రం సహించబోమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గం అబ్జర్వర్ ప్రమోద్ కుమార్. మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి--రవికుమార్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్. మున్సిపల్ కౌన్సిలర్లు, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కో-ఆప్షన్ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, డీసీసీ కమిటీ సభ్యులు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహేందర్. కాంగ్రెస్ అనుబంధ విభాగాల నాయకులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వైయస్సార్ వర్ధంతి



**చౌటుప్పల్ సెప్టెంబర్ 2 వార్తా వేదిక సూర్య:** దివంగత స్వర్గీయ మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గ 17వ వర్ధంతి చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి పరిపాలన ఒక స్వర్ణయుగం అని కొనియాడారు, పేద ప్రజలకోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ ,104, ఫీజు రియంబర్స్మెంట్ , రైతులకు ఉచిత విద్యుత్, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు, రేషన్ కార్డులు, పావులా వడ్డీ రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు, రెండు రూపాయలకు కిలో బియ్యం, నూతన ప్రాజెక్టులు నిర్మించి సువర్ణ పాలన అందించారని కొనియాడారు, ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపాలిటీ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మార్కెట్ వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ గోశిక వినయ్, మండల ఉ మున్సిపాలిటీ అధ్యక్షులు బోయ దేవేందర్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, వెలగ రాజ శేఖర్ రెడ్డి,రామాలయం చైర్మన్ బొబ్బిల్లా మురళి, , సర్పంచ్ లు తిగుళ్ళ చంద్రయ్య, గంజి వనజ కృష్ణ, కౌన్సిలర్ లు కోసనం రాకేష్ రెడ్డి, పాక చిరంజీవి , పిల్లలమర్రి మధుసూదన్, బద్రి గాలయ్య, కాసర్ల మంజుల , చింతల ఉమా మహేశ్వరి, బత్తుల వాణీ, కో ఆప్షన్ మెంబర్లు బాబా షరీఫ్, సందగల్ల విజయ సతీష్, షేక్ పతీమజానిబాబు, పస్తం గంగారాం, మార్కెట్ డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్, బోయ వెంకట్, మాజీ మండల ఉ మున్సిపాలిటీ అధ్యక్షులు బక్క శ్రీనాథ్, సురవి నరసింహ గౌడ్, ఉపసర్పంచ్ లు బొమ్మకంటి కిశోర్ గడ్డం సత్యం, మాజీ సర్పంచ్ లు గోపి సుధాకర్, జాల మల్లేష్ యాదవ్, వెల్వర్తి యాదగిరి, పాల సంఘం చైర్మన్ డిల్లీ శేఖర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, అంతటి బాలరాజు, డిసిసి కార్యదర్శి బత్తుల భద్రం, కేతరాజ్ అచ్చయ్య, శాదిఖన చైర్మన్ కరీం, నాయకులు పెదగొని రమేష్ గౌడ్,మేకల దేవేందర్ రెడ్డి, మస్తాన్ బాబు, కానుగుల వెంకటయ్య, రావుల స్వామి రాజేష్ గౌడ్,ఆవుల యేసు ,దేప రాజు, ఉడుగు రమేష్, పల్లె సురేందర్ రెడ్డి, బండమీద వెంకటేశం,, యాస నరసింహ రెడ్డి,సామకూర యాదయ్య, ఉడుగు వెంకటేష్, పోలోజు శ్రీనివాస చారి, సిలివేరి శ్రీశైలం లందగిరి యాదయ్య, గుండె బోయిన ఐలయ్య, చుక్క కృష్ణ, సంతుబెల్లం కొండ నగేష్ తదితరులు పాల్గొన్నారు..



# యాదాద్రి భువనగిరి

## ఫుట్బాల్లో మల్కాపురం జిల్లా పరిషత్ పాఠశాల చెందిన విద్యార్థులు ఎంపిక







**చౌటుప్పల్ సెప్టెంబర్ 2 వార్తా వేదిక సూర్య :** జిల్లా చర్లపల్లి లో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫుట్బాల్ గర్ల్స్ జూనియర్ అసోసియేషన్ నిర్వహించిన జూనియర్ బాలికలు అండర్ 17 పోటీలో ఎంపిక పోటీలో యాదాద్రి భువనగిరి జిల్లా మల్కాపూర్ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన యు మేఘన, పదవ తరగతి విద్యార్థి సెప్టెంబర్ 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు నిజాంబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినారు. ఆ విద్యార్థినికి మల్కాపూర్ సర్పంచ్ నిరంజన్ గౌడ్ ఉపసర్పంచ్ నరసింహ ఎంఈవో గురువా రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి శోభా మరియు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ భావన ఇతర ఉపాధ్యాయ బృందము అభినందించారు. గ్రామ సర్పంచి ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తామని తెలిపారు.

## రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని వినతి

**- వెంకటాపురం సర్పంచ్ కర్ణకంటి కమలమ్మ యాదయ్య**



**వలిగొండ, సెప్టెంబర్ 2 (వార్తా వేదిక సూర్య):** వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ పంచాయతీకి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి ని నియమించాలని కోరుతూ సర్పంచ్ కర్ణ కంటి కమలమ్మ యాదయ్య జిల్లా పరిపాలన అధికారి అంజిరెడ్డికి వినతి పత్రం సమర్పించారు గ్రామంలో అనేక సమస్యలు నెలకొన్నాయని రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో ఇంచార్జి కార్యదర్శి రెండు గ్రామాలకు బాధ్యత వహిస్తూ సరైన సమయాన్ని కేటాయించకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వెంటనే రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని వారు కోరారు. అదేవిధంగా గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని కోరారు గ్రామంలో స్మశాన వాటిక వరకు, ఆరూరు వేములకొండ రోడ్డు నుండి మత్స్యగిరి గుట్ట వరకు సిసి రోడ్డును నిర్మించాలని మత్స్యగిరి గుట్ట పైన శిథిల వ్యవస్థలో ఉన్న వాటర్ ట్యాంకు స్థానంలో నూతన వాటర్ ట్యాంక్ ను నిర్మాణం చేయాలని గ్రామంలో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించాలని కోరారు. మిగతా గ్రామాలకు అభివృద్ధి కోసం నిధులను కేటాయిస్తున్న ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల సర్పంచ్ లు ఉన్న గ్రామాలకు నిధులను ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వెంటనే గ్రామ సమస్యల పరిష్కారం కోసం నిధులను కేటాయించాలని కోరారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**వలిగొండ: సెప్టెంబర్ 2 ( వార్తావేదిక సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జన నాయకులు మేడి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం కష్టపడుతున్న ప్రజానాయకుడు ఎల్లవేళలా సుఖసంతోషాలు ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. అభిమానులు ప్రజల దీవెనలతో ఇలాంటి పుట్టినరోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ చైర్మెన్ ప్రీతమ్‌ని పరామర్శించిన జర్నలిస్టులు



**మోత్కూరు, సెప్టెంబర్ 02 (వార్త వేదిక సూర్య)** తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ చైర్మెన్ నాగరిగారి ప్రీతమ్ తల్లి వసంత రాణి ఇటీవల మృతి చెందగా,బుధవారం మోత్కూరుకు చెందిన జర్నలిస్టులు హైదరాబాద్ చెంగిచెర్ల లోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. అంతకుముందు వసంత రాణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎస్ ఎన్ చారి,కాయితాల నర్సిరెడ్డి, జిల్లా అక్రిడేషన్ సభ్యులు వెలిమినేటి జాహంగీర్, మండల జర్నలిస్టులు గుంటి అయిలయ్య, ధబ్బేటి సోంబాబు,మాశెట్టి వెంకన్న,గుండు ప్రసాద్, ఆకవరం శ్రీనివాసచారి ,ముషం శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ఖాతర్ రాయబారిగా మోత్కూరు వాసి నియామకం



**మోత్కూరు, సెప్టెంబర్ 02 ( వార్త వేదిక సూర్య):** ఇటీవల ఖతార్ దేశానికి రాయబారిగా నియమితులైన మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన కొప్పుల శ్రీకర్ రెడ్డి బుధవారం ఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. కొండగడపకు చెందిన దివంగత కొప్పుల కృష్ణారెడ్డి అంతర్జాతీయ స్థాయిలో కీలక పదవి చేపట్టడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా చౌటుప్పల్‌లో వృద్ధులకు 80 చేతి కర్రలు, స్టాండ్ల పంపిణీ







**చౌటుప్పల్: సెప్టెంబర్ 2 వార్తా వేదిక సూర్య** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్టీ నాయకులు ఆముదాల పరమేశ్ ఆధ్వర్యంలో జయశ్రీ గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వృద్ధులకు 80 చేతి కర్రలు మరియు స్టాండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా జనసేన పార్టీ ఇన్‌చార్జ్ మేకల సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బడుగు శ్రీరాములు అధ్యక్షతన కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం మేకల సతీష్ రెడ్డి , ఆముదాల పరమేశ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రజాసేవ, సమాజ సేవ పట్ల ఉన్న నిబద్ధతను కొనియాడారు. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కేవలం వేడుకలకు పరిమితం చేయకుండా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. దుపరి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వృద్ధులకు 80 చేతి కర్రలు, స్టాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులు సేవా కార్యక్రమం నిర్వహించిన జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మేకల సతీశ్ రెడ్డి, ఆముదాల పరమేశ్, పీక ప్రవీణ్ కుమార్,పల్చం శ్రీకాంత్, బొల్లం మల్లేశ్, పెద్దగొని లింగస్వామి, ప్రశాంత్, బద్రి రాజు, కునూరు శ్రీకాంత్ సంజయ్, కృష్ణ రెడ్డి,సుల్తాన్ రాజు. రమణబాబు, శివరామ్ ,నిఖిల్,తేజ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భువనగిరిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ఫ్లెక్సీ ప్రదర్శన



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 2 (వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ ప్రభుత్వ 1,000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు తీరును ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో బుధవారం భారీ ఫ్లెక్సీ ప్రదర్శన, నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పిలుపు మేరకు భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని గాంధీ పార్క్ నుంచి ప్రిన్స్ చౌరస్తా (రైతుబజార్ ఎదుట) వరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు 420 హామీలకు సంబంధించిన ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం ప్రిన్స్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, అయితే 1,000 రోజులు గడుస్తున్నా హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేకపోతున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. హామీలు అమలు చేసే వరకు పోరాటం: ఎలిమిటి సందీప్ రెడ్డి

మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమిటి సందీప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించి, హామీలను దశలవారీగా కాకుండా సాధ్యమైనంత త్వరగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు తెలంగాణవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ జేడలు అమరేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు కొలుపుల అమరేందర్, మాజీ జెడ్పీటీసీ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మండల పార్టీ అధ్యక్షుడు జనగం పాండు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు, వార్డు కౌన్సిలర్లు, వివిధ మండలాల అధ్యక్షులు, మహిళా సంఘాల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, మైనార్టీ మాజీ కోఆప్షన్ సభ్యులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గర్భిణీలు,బాలింతలు పోషకాహారం తీసుకోవాలి



**మోత్కూరు, సెప్టెంబర్ 02 ( వార్త వేదిక సూర్య ):** గర్భిణీ స్త్రీలు, బాలింతలు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు అందిస్తున్న పోషకాహారాన్ని తీసుకోవాలని అంగన్ వాడీ టీచర్ ఏ రేణుక కోరారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో అంగన్వాడి కేంద్రం 1లో బాలింతలకు పోషకాహార ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఎం జ్యోతిమేరి పి ఇందిర,ఆయా మంగమ్మ,ఆశ వర్కర్ వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 2 (వార్త వేదిక సూర్య):** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా జనసేన పార్టీ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భువనగిరి పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కొండమడుగు గ్రామంలోని మంగళ మైసమ్మ తల్లి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వలిగొండ మండలంలోని రాజీవ్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మచ్చ కిరణ్ గౌడ్ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ఆశయాలు, సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే జనసేన పార్టీ కార్యకర్తల లక్ష్యమన్నారు. పేదలు, అనాథలు, రోగులు, నిరుపేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజ సేవకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు మహేష్, ఉమ్మడి నల్లగొండ జిల్లా యువజన విభాగం కోఆర్డినేటర్ జూపల్లి గణేష్, భువనగిరి పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎండీ మోసిన్, వలిగొండ మండల అధ్యక్షులు మేడి కుమార్, జిల్లా నాయకులు భువనగిరి దిలీపుడు, రోహిత్, బయ్యా సాయి గణేష్, పుట్ట పవన్ సాయి, మామిడి సాయిరామ్, మోతె కుమార్, బర్లా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 106 || గురువారం || సెప్టెంబర్, 3, 2026



# యాదాద్రి భువనగిరి

# తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ స్క్రీనింగ్ క్యాంపు




**చౌటుప్పల్ సెప్టెంబర్ 2 వార్తా వేదిక సూర్య** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా స్వయం సహాయక సంఘం మహిళలకు బుధవారం ఉచిత మెడికల్ టెస్టులు మరియు హెల్త్ స్క్రీనింగ్ క్యాంపు కార్యక్రమాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా 50 మంది మహిళలకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు బీపీ, రక్తంలో చక్కెర, హిమోగ్లోబిన్, బరువు, బి ఎం ఐ తదితర పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి వైద్యులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలకు సంబంధించిన మందులు,సూచనలు, మరియు సలహాలు అందించారు. మహిళల్లో రక్తహీనత, మధుమేహం, అధిక రక్తపోటు, థైరాయిడ్ సమస్యలు, మహిళల సంబంధిత ఆరోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తించి తగిన వైద్య సేవలు పొందేలా అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం మరియు వ్యాధులను ముందుగానే గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ, మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రారంభ దశలోనే వ్యాధులను గుర్తించి చికిత్స పొందడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. "మహిళలు బాగుంటేనే వారి ఇల్లు బాగుంటుంది, ఇల్లు బాగుంటేనే ఊరు బాగుంటుంది, ఊర్లు బాగుంటేనే దేశం బాగుంటుంది "అని అన్నారు.

అనంతరంమెడికల్ ఆఫీసర్ డాక్టర్ కాటం రాజు మాట్లాడుతూ ఈ మెడికల్ టెస్టింగ్ క్యాంపు లు చౌటుప్పల్ మండలంలో ఉన్న అన్ని స్వయం సహాయక సంఘం మహిళలు ఇచ్చిన ప్రణాళిక ప్రకారం జరుపబడును, కావున అందరు తప్పకుండ వినియోగించుకోవాలని, ఏవైనా ఆరోగ్య పరమైన సమస్యలు ఉంటే డాక్టర్స్ ని సంప్రదించి వెంటనే చికిత్స తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ హెల్త్ స్క్రీనింగ్ క్యాంపులో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోషిక వినయ్, నాగిరెడ్డి డి ఆర్ డి ఓ, డాక్టర్ వీణ డిప్యూటీ డిఎంహెచ్వో యాదయ్య, రవీందర్, శ్రీధర్ రెడ్డి మున్సిపాలిటీ ఆర్వో, ల్యాబ్ టెక్నీషియన్స్ ఇందిర, పద్మ, ఫార్మసిస్ట్ ఉమా, స్టాఫ్ నర్సులు అశ్విని, రాధికా, జ్యోతి, ఎం పి హెచ్ ఎ సరళ, ఎం పి హెచ్ ఎ వేణు, గంగాధర్, సూపర్వాయిజర్లు,వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన..

## హామీల అమలులో ఘోర వైఫల్యం

- ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి:

- డా. సుర్కంటి శ్రీధర్ రెడ్డి. మందోళ్ల గూడెం గ్రామ ఉపసర్పంచ్. ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు

**చౌటుప్పల్ సెప్టెంబర్ 2 వార్త వేదిక సూర్య**



బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క పథకం కూడా సరిగ్గా చేయక మునుగోడు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మందోళ్లగూడెం ఉపసర్పంచ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షులు డా. సుర్కంటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వెయ్యి రోజులు పూర్తయినా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని విమర్శించారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, యూరియా, పెన్షన్లు తదితర సమస్యలతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు, అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న పాలనకు పొంతనే లేదని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని, హామీల అమలుపై ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డా. సుర్కంటి శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వం దిగివచ్చే వరకు ప్రజల పక్షాన ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మానే రవికుమార్, మాజీ సర్పంచ్ బక్క శంకరయ్య, మాజీ ఉపసర్పంచ్ బోరం ప్రకాష్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఇట్టబోయిన శంకరయ్య, పాపగల రామచంద్రం, కళ్లెం రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- కంచి రవికుమార్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి.



**రామన్నపేట సెప్టెంబర్ 2, ( వార్తా వేదిక సూర్య ):** మూడు సంవత్సరాల నుండి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన 6 ణూ లు,ా=జ ఇవ్వాలని , ఖూ రద్దుచేసి ూూ అమలు చేయాలని, హెల్త్ కార్డులు పూర్తిస్థాయిలో అమలయ్యేలా చేయాలని, జీవో నెంబర్ 25 సవరించాలని , 317 బాధితులకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ డిమాండ్ చేశారు. రామన్నపేట మండలంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుంటే సెప్టెంబర్ 10వ తేదీన ఎల్బీ స్టేడియం హైదరాబాదులో భారీ ధర్నా చేపట్టనున్నట్లుగా , ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రులందరూ ు+జుజీూజ ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరై డిమాండ్లను సాధించుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి కట్ట కృష్ణ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి మంకాల కుమారస్వామి ఉపాధ్యక్షులు ఘూసిరాం కోశాధికారి కర్నె త్రివేణి ప్రసాద్ గారు, ఖీఔ మండల కన్వీనర్ మధుబాబు సీనియర్ నాయకుడు వెంకటయ్య పాల్గొన్నారు.

## అసమానతలు లేని సమాజాన్ని నిర్మించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**మోత్కూరు, సెప్టెంబర్ 02 ( వార్త వేదిక సూర్య ),:** సామాజిక,ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని నిర్మించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎం. ఎస్. పి. జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ, జిల్లా మాజీ అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ లు పిలుపునిచ్చారు. బుధవారం మోత్కూరులో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల స్థాయి సమావేశం మండల ఇంచార్జీ కూరెళ్ళ శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 80 కావోస్తున్న దేశవ్యాప్తంగా కొన్ని రాష్ట్రాలలో కుల వ్యవక్ష జరుగుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో అక్టోబర్ 7న అమరావతిలో జరగనున్న జాతీయ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ ఎఫ్ సమావేశాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా గణపాక నవీన్ మాదిగ, అధికార ప్రతినిధిగా వడ్డేపల్లి జగన్ మాదిగ,ప్రధాన కార్యదర్శి వినోద్ మాదిగ, ఎం.ఎస్.ఎఫ్. . మండల అధ్యక్షులుగా చెడిపల్లి హుస్సేన్ మాదిగ, అధికార ప్రతినిధిగా మెంట నవీన్ మాదిగ, పట్టణ అధ్యక్షులుగా మేడి వినయ్ మాదిగ, అధికార ప్రతినిధిగా మెంట గణేష్ మాదిగ, మాదిగ విద్యార్థి సమాఖ్య అధ్యక్షులుగా కందుల చందు,అధికార ప్రతినిధిగా మెంట కిషన్, ప్రధాన కార్యదర్శిగా రోహిత్ ఎన్నుకున్నట్లు మహేందర్, చంద్ర స్వామి లు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

- రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన
- మోటకొండూరు ఎస్సై కుమారస్వామి యాదవ్



**మోటకొండూరు, సెప్టెంబర్ 2 (వార్త వేధిక సూర్య):-** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని మోటకొండూరు ఎస్సై కుమారస్వామి యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని ఆరెగూడెం రోడ్డు ఎంట్రెన్స్ వద్ద పోలీసుల ఆధ్వర్యంలో 'రోడ్డు భద్రతా అవగాహన సదస్సు'ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కుమారస్వామి యాదవ్ వాహనదారులకు రహదారి భద్రతపై పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడటం వల్ల జరిగే ప్రమాదాలను వివరించారు. మన చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని, తద్వారా కుటుంబాలు రోడ్డున పడతాయని గుర్తుచేశారు. అలాగే, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, వాహనదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కిషోర్ కుమార్‌ని విమర్శించే ఆమెకు లేదు

**మోత్కూరు, సెప్టెంబర్ 02 ( వార్త వేదిక సూర్య):** తుంగతుర్తి నియోజకవర్గ పక్షాన ప్రతినిత్యం పోరాటాల నిర్వహిస్తున్న తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ను విమర్శించే హక్కు దాచారం సర్పంచ్ కర్నే జ్యోతి కి లేదని ఆ గ్రామం మాజీ సర్పంచ్ అండం రజిత రాజిరెడ్డి అన్నారు. బుధవారం దాచారం గ్రామంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. కిషోర్ కుమార్ గత 10 ఏళ్ళుగా తుంగతుర్తి నియోజకవర్గంలోని అభివృద్ధి చేశారని, నేడు ఎలాంటి అభివృద్ధి జరుగుతుందో ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు.

సర్పంచ్ గా ఎన్నికల ముందు జ్యోతి ఇచ్చిన హామీలలో మూసీ నది పోయే బాటలో కల్వర్టు నిర్మిస్తున్న హా మీ ఇచ్చి నేటికి నెరవేరలేదన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కడమంచి వస్తాద్ ఉపాధ్యక్షులు మతంగి మల్లయ్య కార్యదర్శి భీమన బోయిన చిన్న కొమురయ్య, చిల్లర లింగమ్మ, మురళి, మర్రి చంద్రయ్య, సమ్మటి చంద్రయ్య, జినుకల యాదగిరి, సూరారం రాజు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వామి రామానంద తీర్థలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు

- చైర్మన్ డాక్టర్ కిషోర్ రెడ్డి

**పోచంపల్లి సెప్టెంబర్ 2 ( వార్తా వేదిక సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని యువతీయువకులకు పోచంపల్లి మండలం జలాల్ పూర్ లోని స్వామి రామానంద తీర్థ లో అందించే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలని స్వామి రామానంద తీర్థ చైర్మన్ డాక్టర్ ఎన్. కిషోర్ రెడ్డి కోరారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో "దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన" పథకం ద్వారా స్వామి రామానంద తీర్థ లో యువతకు మూడు నెలల పాటు ఉచిత భోజనంతో కూడిన ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన అన్నారు. అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్, సోలార్ టెక్నీషియన్, ఎలక్ట్రీషియన్,ఆటోమొబైల్, మొబైల్ టెక్నీషియన్ , సీసీ టీవీ ఇన్స్టాలేషన్, కంప్యూటర్ హార్డ్వేర్ మరియు డాటా ఎంట్రీ ఆపరేటర్ లలో శిక్షణ అందించి ఉద్యోగ ఉపాధి కల్పిస్తామని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ పాసైన అభ్యర్థులు 18 నుండి 28 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 9133908000,9133908111, 9133908222, 9948466111లను సంప్రదించాలని కోరారు.

## మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పాలకుడు

మోటకొండూరులో ఘనంగా వర్ధంతి కార్యక్రమం



**మోటకొండూరు, సెప్టెంబరు 2(వార్త వేధిక సూర్య):-** బడుగు, బలహీన వర్గాలు, రైతులు, పేదల ఆశాజ్యోతి, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం మోటకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. యువజన కాంగ్రెస్ ఆలేరు అసెంబ్లీ జనరల్ సెక్రటరీ బుగ్గ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు ముందుగా మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం 'జోహార్ వైఎస్సార్.. వైఎస్సార్ అమర్ రహే' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ అహర్నిశలు పరితపించారని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, 108 అంబులెన్స్ సేవలు, వృద్ధాప్య పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో ఆయనను చిరస్థాయిగా నిలిపాయని గుర్తుచేశారు. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందించిన గొప్ప పాలకుడు అని ప్రశంసించారు. మహానేత ఆశయాలను కొనసాగిస్తూ, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘ శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షుడు భూమండ్ల అశోక్, యూత్ కాంగ్రెస్ ఆలేరు అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆలేటి ఉమేష్, నాయకులు కొల్లూరి రంజిత్, అద్దమడుగు నాగరాజు, వస్పరి శ్రీకాంత్, బాల్ద బాలసిద్ధులు, రాపోలు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ వర్ధంతి



**బొమ్మలరామారం,సెప్టెంబర్ 2 వార్తా వేదిక సూర్య** యాదాద్రి భువనగిరి జిల్లాలోని బొమ్మలరామారం మండల కేంద్రంలో బుధవారం దేవన్నత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని బుధవారం వైఎస్ఆర్సీ టిపి జిల్లా నాయకులు సుర్వి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి గుండెలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ క్రాంతి కుమార్, సిహెచ్ఓ మురళీధర్ రెడ్డి, మల్లేష్, వినయ్, కొండల్, శ్రీకర్, వినోద్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## పల్లెర్ల గ్రామంలో నేత్రపర్వతంగా ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుకలు



**ఆత్మకూరు (ఎం), సెప్టెంబర్ 02,(వార్త వేదిక సూర్య):** ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు ఎంతో భక్తిశ్రద్ధలు, అత్యంత వైభవంగా ఘనంగా జరిగాయి. గ్రామ ప్రజలందరూ ఏకమై అమ్మవారికి నిష్టతో బోనాలు సమర్పించి, తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. భక్తుల శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లతో పల్లెర్ల గ్రామం మారుమోగింది. మహిళలు భక్తిప్రపత్తులతో నెత్తిపై బోనాలు ధరించి, మంగళహారతులు పాడుతూ అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా తరలివచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్ మాట్లాడుతూ... "అమ్మవారి దయాకటాక్షాలు పల్లెర్ల గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, ఊరు ఎలాంటి ఈతిబాధలు లేకుండా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు" తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం



**మోత్కూరు, సెప్టెంబర్ 02 ( వార్త వేదిక సూర్య):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 3న స్థానిక హెచ్.పి. పెట్రోల్ బంక్ వద్ద టీఎస్ యుటిఎఫ్, ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదానం శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జిల్లా చైర్మెన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చునన్నారు ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**